# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 15, ఫిబ్రవరి 2026 16 పేజీలు




2 లో..

# హర హర.. మహా దేవ



నేడు మహాశివరాత్రి

- జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులు
- శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు
- రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాల సమర్పణ
- బస్టాండ్ నుంచి ఆలయం వరకు భక్తులకు ఉచిత బస్సులు

**వేములవాడ, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ భీమేశ్వర ఆలయంలో నేడు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 12 నుంచి మూడు గంటల వరకు పట్టణ ప్రజలకు దర్శనానికి అనుమతిస్తారు. 3గంటల 30 నిమిషాల నుంచి 4గంటల వరకు ఆలయ శుద్ధి, మంగళవాయిద్యాలు, 4గంటల నుంచి 4గంటల 25 నిమిషాల వరకు ఆలయంలో సుప్రభాత సేవ, తదనంతరం 4:25 నిమిషాల నుంచి 6గంటల వరకు ప్రాతఃకాల



2 లో..

# రూ.10వేలా... పడేస్తాం...

మెడీవేస్ట్ అడ్డాగా డంప్ యార్డు
నిబంధనలకు తిలోదకాలు
కానరాని పర్యవేక్షణ

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**
నగరం మొత్తానికి ఉన్న డంప్ యార్డును మెడీవేస్ట్‌తో నింపేందుకు వచ్చిన ట్రాక్టర్‌ను కరీంనగర్ మున్సిపల్ అధికారులు పట్టుకున్నారు. అయితే పట్టుకున్న ట్రాక్టర్‌కు 10 వేల రూపాయల జరిమానా విధించి,వదిలివేసినట్టు సమాచారం. అయితే వెంటనే మరుసటి రోజు అదే ట్రాక్టర్ మళ్ళీ మెడీవేస్ట్ డంప్ యార్డుకు తీసుకురావడంతో మళ్ళీ అధికారులు పట్టుకున్నట్టు తెలుస్తుంది.డంప్ యార్డ్ ను మెడివెస్ట్ కంపుతో నింపుతున్న వైనంపై వార్తా ప్రత్యేక కథనం..

**10వేలా... పడేస్తాం:**
కేవలం ఒక రోజు వ్యవధిలో రెండు సార్లు ఒకే వైద్యశాలకు చెందిన మెడీవేస్ట్ ను డంప్ యార్డులో అధికారులు పట్టుకున్నట్లు సమాచారం.అది డంప్ యార్డా లేక మెడీవేస్ట్ యార్డా అంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే సదరు పేరున్న వైద్యశాల నిర్వాహకులు మాత్రం 10వేలా,





2 లో..

# చైర్మన్ గిరి కోసం పోటా పోటీ

2వ పేజీలో...

జగిత్యాల కాంగ్రెస్‌లో రెండు వర్గాలు
క్యాంపుకు తరలి వెళ్లిన రెండు వర్గాలు
కాంగ్రెస్ అధిష్టానం ఎవరి వైపు ముగ్గు చూపును
ఉత్కంఠంగా మారిన చైర్మన్ పదవి వ్యవహారం
రేపు చైర్మన్ గిరి వ్యవహారానికి తెర

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**
మున్సిపల్ ఎన్నికల గెలుపోటము లలో నువ్వా నేనా అన్న చందంగా తీవ్ర పోటీ జరగగా గెలుపొందిన అభ్యర్థులు సంతోషంగా ఉండగా ఓడిపోయిన వారు దుఃఖ సాగరంలో మునిగిపోతున్నారు.జగిత్యాల జిల్లాలో 5 మునిసిపాలిటీలు ఉన్నాయి జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి మున్సిపాలిటీ లో ఉన్నాయి. జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులు మెట్పల్లి మున్సిపాలిటీలో 26

# హాట్ టాపిక్‌గా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక

- చైర్‌పర్సన్ రేసులో ముగ్గురు అభ్యర్థుల పోటితో ఉత్కంఠ
- ఎన్నికలో అంతిమంగా కెటిఆర్‌దే ఫైనల్ నిర్ణయం...
- క్యాంపునకు వెళ్లిన బిఆర్ఎస్ అభ్యర్థులు

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
ప్రస్తుతం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక అంశం సిరిసిల్లలో హాట్ టాపిక్‌గా మారింది. బిఆర్ఎస్ కెటిఆర్‌కు కంచుకోటగా ఉన్న సిరిసిల్లలో చైర్‌పర్సన్ పదవి కోసం ముగ్గురు అభ్యర్థులు 2లో...

## హర హర.. మహా దేవ

### మొదటి పేజీ తరువాయి..

పూజ, తర్వాత అనువంశిక అర్చకులకు దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 7గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టువస్త్రాలు సమర్పిస్తారు. 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు అందించే కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం 4గంటలకు శివ దీక్ష, మాలధారణ వేసుకున్న స్వాములకు దర్శనాలకు అనుమతిస్తారు. సాయంత్రం 6గంటల 5 నిమిషాలకు ఆలయంలో 365 మట్టి ప్రమిదలతో 11 మంది అర్చకులచే వైభవంగా మహాలింగార్చన గావిస్తారు. 11:35 నిమిషాలకు లింగోద్భవ కాలం నందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. తర్వాత భక్తులకు నిరంతర దర్శనాన్ని కల్పిస్తారు.

**భారీగా తరలి వచ్చిన భక్తులు...**

మహాశివరాత్రి సందర్భంగా భీమేశ్వర క్షేత్రానికి ఒక రోజు ముందే భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో చలువ పందిళ్లు వేశారు. వసతి గదులను అందుబాటులో ఉంచారు. రాజన్న భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి.

**భక్తుల కోసం బస్టాండ్ నుంచి ఆలయం వరకు ఉచిత బస్సులు...**

శ్రీ భీమేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి రాజన్న ఆలయం వరకు ప్రజల సౌకర్యార్థం పద్నాలుగు ఉచిత బస్సులను నిరంతరం అందుబాటులో ఉంచారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా బస్సులను అలంకరించారు. భక్తులు ఉచిత బస్సులను వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## రూ.10వేలా... పడేస్తాం...

### మొదటి పేజీ తరువాయి..

పడేస్తాం అనే విధంగా వ్యవహరించడం గమనార్హం. అయితే మెడీవేస్ట్ సేకరించేందుకు ప్రత్యేక టెండర్ దారులు ఉన్నప్పటికీ, నగరంలోని కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు సాధారణ చెత్త సేకరణతో పాటే మెడీవేస్ట్ కూడా పంపిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఆధ్వర్యంలో మెడీవేస్ట్ మేనేజ్మెంట్ సరిగా లేనందుకు గతంలో లక్షల్లో జరిమానాలు విధించినప్పటికీ వారి తీరు మారట్లేదు అనే విమర్శలు లేకపోలేదు. అయినప్పటికీ ఆసుపత్రులు డంప్ యార్డుకు మెడీవేస్ట్ తరలించడం ఆపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది..

**కానరాని పర్యవేక్షణ :**

దాదాపు ప్రతీ రోజూ డంప్ యార్డుకు మెడీవేస్ట్ వస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నా, పర్యవేక్షణ లోపం ఉండడం వల్లే యదేచ్ఛగా ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో నగరంలో కలకలం రేపిన కాలు ఘటన మరవక ముందే, ప్రతిరోజు మెడీవేస్ట్ డంప్ యార్డుకు వస్తుండడంతో ప్రజల్లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రోజు వారిగా ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయడంతో పాటు, మెడీవేస్ట్ తరలించే టెండరుదారులను కూడా ఖచ్చితంగా నిబంధనలు పాటించేలా కార్పొరేషన్ అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నగర ప్రజల చిరకాల వాంఛ అయిన డంప్ యార్డ్ సమస్యను తీరుస్తానని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవలే ఓ సభలో ప్రకటించినట్లు సమాచారం..అయితే ఆమ్యామ్యాల మత్తులో ఉన్న కొందరు అధికారుల నిర్వాకంతో నిజాయితీ గల అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుసగుసలు వినబడుతున్నాయి.సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడడంతో పాటు, విధుల్లో నిరక్ష్యం వహిస్తున్న అధికారులు, ఉద్యోగులపై శాఖాపరమైన దర్యాప్తు చేపట్టి, చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే అధికారులుమళ్ళీ 10 వేల రూపాయల జరిమానా విధిస్తారా లేక కఠిన చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే...

## చైర్మన్ గిరి కై పోటా పోటీ

### మొదటి పేజీ తరువాయి..

వార్డులు రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులు ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉన్నాయి.కాగా ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డుల లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. అలాగే కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులకు గాను కాంగ్రెస్ 19 బి ఆర్ ఎస్ ఎనిమిది బిజెపి ఆరు గెలుపొందాయి. మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులలో బిజెపి 10 కాంగ్రెస్ 6 బిఆర్ఎస్ 6 ఇండిపెండెంట్లు 4 గెలుపొందారు.రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను కాంగ్రెస్ 3 టిఆర్ఎస్ 3 బిజెపి 6 వార్డులు గెలుపొందారు.జగిత్యాల మున్సిపాలిటీలో మాత్రం రసవత్తర పోటీ జరగదా అభ్యర్థులు మాత్రం అంచనాలకు మించి ఏ వర్గానికి కరెక్ట్ మెజార్టీ రాకుండా గెలుపొందారు.

జగిత్యాల కాంగ్రెస్ లో రెండు వర్గాలుగా విడిపోవడంతో చైర్మన్ పీఠం ఎవరికి దక్కనుందో తెలియడం లేదు. గత 40 సంవత్సరాల నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఎమ్మెల్యే మంత్రి పదవులతో పాటు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ధర్నా రాస్తారోకో లో పాల్గొనడంతోపాటు కేసులు నమోదు కాగా జైలు శిక్ష కూడా అనుభవించినారు. 20 14 లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఆ సమయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయగా నిల సంజయ్ కుమార్ ఓడిపోగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 2019 ఎన్నికలలో మళ్లీ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇద్దరు పోటీ పడగా జీవన్ రెడ్డి ఓడిపోయి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గెలుపొందారు. ఈ 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డిని అనేకమార్లు టిఆర్ఎస్ పార్టీలో కలవమని కోరినప్పటికీ నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీని వి డక బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేదు. మళ్లీ 2,000 24 డిసెంబర్లో జరిగిన ఎన్నికలలో మధ్య మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పోటీ చేయగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఓడిపోయి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన అవసర నిమిత్తం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి పలువురితో సమాచారాలు పంపగా అధిష్టానం రెండు నెలల తర్వాత కాంగ్రెస్ పార్టీలో కలవచ్చాన్ని తెలుపగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలవడానికి తిరస్కరించారు.

దీంతో కొద్దిరోజులు అనంతరం జీవన్ రెడ్డి చెప్పకుండానే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రభుత్వంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించడంతో అప్పటినుండి ఇప్పటివరకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి వెళ్ళింది. మున్సిపల్ ఎన్నికలలో జగిత్యాల 50 వార్డులకు గాను 50 వార్డుల టికెట్లు నాకే ఇవ్వాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధిష్టానానికి తెలపడంతో కాంగ్రెస్ అధిష్టానం సే రి 25 టికెట్ తీసుకోమని తెలుపగా జీవన్ రెడ్డి 50 నాకే కావాలని కర కండి గా చెప్పడం తో 35 వరకు ఇస్తామన్న జీవన్ రెడ్డి ఒప్పుకోకపోవడంతో అధిష్టానం పై గ్రహంతో మొత్తం టికెట్లు మీరే తీసుకోండని జీవన్ రెడ్డి తెలుపగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు 35 టికెట్లు తీసుకొని 15 టికెట్లు మాత్రం జీవన్ రెడ్డి వర్గానికి అప్పచెప్పగా తనకు అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ రెబల్గా పలువురుని పోటీలో ఉంచారు.

దీంతో మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెబల్గా పోటీ చేస్తున్న వ్యక్తులకు మాజీ మంత్రి ప్రచారం చేయగా అందులో 10 మంది కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థులు గెలుపొందారు .కాంగ్రెస్ పార్టీ బీఫారం మీద పోటీ చేసిన ఏడుగురు మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యక్తులు గెలుపొందారు మొత్తం 17 మంది మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యక్తులు మున్సిపల్ కౌన్సిలర్లు గెలుపొందారు.ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి చెందిన 35 మంది భీఫారంతో పోటీ చేయగా 16 మంది మాత్రమే గెలుపొందారు. మరో ఇద్దరు ఇండిపెండెంట్గా గెలుపొందారు. ఆరుగురు బిజెపి పార్టీ నుండి గెలుపొందగా ముగ్గురు బిజెపి రెబల్గా పోటీ చేసి గెలుపొందారు.

నలుగురు బిఆర్ఎస్ నుండి గెలుపొందారు ఇద్దరు ఎంఐఎం పార్టీ నుండి గెలుపొందారు.కాగా జగిత్యాల మున్సిపల్ పీఠం దక్కించుకోవాలంటే మ్యాజిక్ ఫీగ ర్ 26 స్థానాలు ఉండాలి ఎవరికి 26 లేకపోవడంతో గురువారం రాత్రి సంజయ్ వర్గం క్యాంపుకు వెళ్ళింది ఇట్టి విషయం తెలియగానే జీవన్ రెడ్డి వర్గం శుక్రవారం తన అభ్యర్థులతో క్యాంపుకు వెళ్లారు.మున్సిపల్ చైర్మన్ స్థానానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం నుండి అడ్వాల జ్యోతి లక్ష్మణ్ తో పాటు సమీన్ల వాణి శ్రీనివాస్ లు చైర్మన్ స్థానానికి పోటీ పడగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం నుండి తో పారపు లావణ్య రజనీకాంత్ , ములస్తం లావణ్య లకు చైర్మన్ ఇస్తే బాగుంటదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధిష్టానానికి ప్రతిపాదించారు .

ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం సీరియస్గా తీసుకుని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్యనున్న బేధాభిప్రాయం పక్కనపెట్టి అధిష్టానం సీనియర్ కార్యకర్త జెండా మోసిన వ్యక్తులకే చైర్మన్ చైర్మన్ పీఠం అందజేయాలని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు .ఎ ది ఏమైనా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రెండు వర్గాలు క్యాంపుకు వెళ్లడంతో ఎవరు చైర్మన్ పీఠం దక్కించుకుంటారో అధిష్టానం ఎవరికీ ఇవ్వండాన్ని తెలుపుతుంది ఎవరు ఎవరికి మద్దతిస్తారు చైర్మన్ పీఠం ఎవరు దక్కించుకుంటారో సోమవారం తేలనుంది.

## హాట్ టాపిక్‌గా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక...

### మొదటి పేజీ తరువాయి..

పోటీ పడుతున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాదించి స్పష్టమైన మెజారిటీ సాదించిన విషయం తెలిసిందే. మున్సిపల్ పరిధిలో 39 వార్డులకు గాను 27 స్థానాలను బిఆర్ఎస్ గెలుపొందింది. గెలుపొందిన అభ్యర్థులను పార్టీ ముఖ్యనేతలు క్యాంపుకు తరలించారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడ చూసి సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ గురించే చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణితో పాటు గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్, మంచె రేణుక శ్రీనివాస్‌లు పోటీ పడుతున్నట్లు తెలిసింది. ఇందులో జిందం కళా చక్రపాణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గత ఐదు సంవత్సరాలుగా పని చేయగా వైస్ చైర్మన్‌గా మంచె శ్రీనివాస్ కొనసాగారు. ప్రస్తుతం మున్సిపల్ చైర్‌పర్సన్ జనరల్ మహిళకు కేటాయించడంతో జిందం కళా, మంచె రేణుక, గుండ్లపెల్లి నీరజలు పోటీ పడుతున్నారు. అలాగే కల్లూరి రేణుక రాజు కూడ పోటీలో ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఈ చైర్‌పర్సన్ ఎన్నిక రాజకీయ వర్గాల్లో చర్చనీయంశంగా మారింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ సొంత నియోజకవర్గం కావడంతో ఇక్కడి ప్రతి నిర్ణయం ఆయన పర్యవేక్షణలోనే జరుగుతుంది. అభ్యర్థుల మద్య గొడవలు లేకుండ అందరినీ సమన్వయం చేసి ఏకాభిప్రాయం చేసే వ్యూహంలో కెటిఆర్ ఉన్నట్లు తెలిసింది. స్థానిక నేతలతో చర్చించి కెటిఆర్ ఎవరి పేరును ఖరారు చేస్తే వారే మున్సిపల్ పీఠాన్ని అధిరోహించనున్నారు. చైర్‌పర్సన్ రేసులో ఉన్న అభ్యర్థుల పనితీరు వారికి ప్రజల్లో ఉన్న ఆదరణపై కెటిఆర్ ఇప్పటికే ఇక అంచానకు వచ్చినట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల పలితాల తరువాత ఇపుడు అందరి దృష్టి ఫిబ్రవరి 16న జరుగనున్న మున్సిచైర్‌పర్సన్ ఎన్నికపై ఉంది. అదే రోజు ఉదయం పదకొండు గంటలకు గెలుపొందిన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ఉంటుంది. అనంతరం మద్యాహ్నం ప్రత్యేక సమావేశం నిర్వహించి చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారు. సిరిసిల్లలో అధిక శాతం పద్మశాలి సమాజం ఉండడంతో ఆ వర్గానికి చెందిన వారికే చైర్‌పర్సన్ స్థానం దక్కుతూ వస్తోంది. అలాగే వైస్ చైర్మన్‌గా సిరిసిల్లలో భారీ మెజారిటీ సాధించిన బింగి రాంబాబు పేరు కూడ వినపడుతోంది. అంతిమంగా పార్టీ ఎవరిని ఖరారు చేస్తుందనేది వేచి చూడాలి. మొత్తం 39 వార్డులలో 27 బిఆర్ఎస్, ఆరు కాంగ్రెస్, ఐదు బిజెపి ఒకరు స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు.

## వేయి స్తంభాల గుడిని సతీసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

ఫిబ్రవరి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



మహాశివరాత్రి వేడుకల సందర్భంగా వరంగల్‌లోని ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి (వెయ్యి స్తంభాల ఆలయం) లో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి శ్రీ రుద్రేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం లోకకల్యాణార్థం నిర్వహించిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనం చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె డా. శ్రీగోదా విష్ణురెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు హాజరయ్యారు.

# ఓదెలలో శ్రీ మల్లికార్జున స్వామి శోభయాత్ర

## మంగళ హారతులతో దర్శించుకున్న భక్తులు

ఓదెల,(ప్రభాతవార్త):





పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రం ఓదెల మండల కేంద్రంలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి ఈ సందర్భంగా స్వామివారి బ్రహ్మోత్సవాల లో భాగంగా ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి కళ్యాణం శుక్రవారం కన్నుల పండగ నిర్వహించి శనివారం ఉదయం స్వామివారికి నిత్యోత్సవం నాకబలి రుద్ర ఆవాసం హారతి మంత్ర పుష్పం తీర్థ ప్రసాద వితరణ మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం ఓదెల మండల కేంద్రంలో శోభయామనంగా శోభయాత్ర గా ఊరేగించారు ఇందులో భాగంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని ఆలయం నుండి గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట డప్పు చప్పుల మధ్యలో ఒగ్గు కళాకారులతో నృత్య ప్రజాదర్శనలతో స్వామివారి రథాన్ని తిప్పుతూ స్వామివారి దర్శనం కొరకు భక్తులు మంగళ హారతులతో స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఈవో బి సదయ్య స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ,ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, ఆలయ ధర్మకర్తలు తీర్థాల రాజా రామ్, కొండ శ్రీనివాస్ గౌడ్, ఉప్పుల శ్రవణ్ కుమార్,గంట రమేష్, సామల యమున, జంగ కొమురయ్య, కోడాటి మనోహర్రావు, జీలుక రవీందర్, కట్కూరి సమ్మిరెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, ఈరవేణి రవికుమార్, స్థానిక వార్డు సభ్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి అర్చక బృందం ఒగ్గు పూజారులు నాయి బ్రాహ్మణులు స్వామివారి ఊరేగింపు వేడుకలో పాల్గొన్నారు

# గొలుసు మద్యం షాపుల రద్దుకు భోజన్నపేట గ్రామస్తుల ఏకోన్ముఖ నిర్ణయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని భోజన్నపేట గ్రామస్తులు సామాజిక చైతన్యాన్ని చాటుతూ మద్యం మహమ్మారికి వ్యతిరేకంగా ముందడుగు వేశారు. గ్రామంలోని అనధికార గొలుసు మద్యం షాపుల వల్ల యువత వ్యసనాలకు బానిసలవుతున్నారని, బహిరంగ మద్యపానంతో మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ.. వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సుమారు 70 మంది గ్రామ యువత మరియు గ్రామస్తులు సంతకాలు చేసిన విజ్ఞాపన పత్రాన్ని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బందారి త్రివేణి అనిల్‌కు శనివారం అందజేశారు.మద్యం వల్ల దినసరి కూలీలు తమ సంపాదనను తగలేస్తూ కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతున్నారని, ఇది కుటుంబ కలహాలకు, అనారోగ్యాలకు దారితీస్తోందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ బందారి త్రివేణి అనిల్, గ్రామాభివృద్ధి కోసం ప్రజలు చూపిన ఈ చైతన్యం అభినందనీయమని కొనియాడారు. రాబోయే గ్రామసభలో మద్యపాన నిషేధ అంశాన్ని అధికారిక తీర్మానంగా ప్రవేశపెట్టి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. భోజన్నపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఆమె కోరారు.

# గడ్డిమందు తాగిన వారిని సకాలంలో ఆసుపత్రికి చేర్చితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చు

## -కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పారాకుట్ (గడ్డిమందు) సేవించిన బాధితులను 45 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకువస్తే వారిని బతికించే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్ తెలిపారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎండోసల్ఫాన్‌కు విరుగుడు ఉండేదని, కానీ గడ్డిమందుకు విరుగుడు లేకపోవడం వల్ల మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అధునాతన చికిత్స, స్పెషల్ ఫిల్టర్ల సహాయంతో మెడికవర్‌లో ఇప్పటివరకు 200 మంది బాధితులకు చికిత్స అందించి 52 మందిని ప్రాణాపాయం నుంచి కాపాడగలిగామని వివరించారు. ముఖ్యంగా గడ్డిమందు తాగిన వారికి ఆక్సిజన్ పెట్ట కూడదని, అది ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. అదేవిధంగా, కిడ్నీ సమస్యలపై స్పందిస్తూ.. షుగర్, బీపీ ఉన్నవారు నడుము నొప్పిని నిర్లక్ష్యం చేయవద్దని, ఇష్టానుసారంగా పెయిన్ కిల్లర్స్ వాడటం వల్ల కిడ్నీలు దెబ్బతింటాయని సూచించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్నాకర్, దాసరి చంద్రశేఖర్, బొంగోని హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రాజీవ్ రహదారిపై కొబ్బరి బొండాల మినీ వ్యాన్ బోల్తా

### -డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఆంధ్ర నుంచి కొబ్బరి బోండాలతో కరీంనగర్ కు వస్తున్న మినీ ఆటో బోల్తా పడిన సంఘటన శనివారం ఎల్ఎండి వద్ద చోటుచేసుకుంది. డ్రైవర్ కథనం మేరకు ఆంధ్ర నుంచి టీజీ 27 టి 0524 గల మినీ వ్యాన్ లో కరీంనగర్ కు కొబ్బరి బొండాలతో లోడ్ చేసుకొని కరీంనగర్ వస్తుండగా ఎల్ఎండి వద్ద ఎక్సెల్ విరిగిపోవడంతో అదుపుతప్పి డివైడర్ దాటి హైదరాబాద్ వైపు బోల్తాపడింది. డ్రైవర్ రాజు కు గాయాలయ్యాయి. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు నిత్యం రద్దీతో ఉండే రహదారిపై ప్రమాదం జరగడంతో అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న హెచ్ కె ఆర్ సిబ్బంది బ్లూ కోర్టు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బోల్తా పడిన మినీ వ్యాను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## గోదావరి నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ధర్మపురి,(ప్రభాతవార్త):



ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నదిలో గుర్తుతెలియని ఓ మృతదేహాన్ని భక్తులు గమనించి పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఉదయాన్నే బయటికి తీయించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి 40 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు ఉంటుందని భావిస్తున్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రభాతవార్త కోనరావుపేట:



అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబీకులకు భారం కావద్దని మనోవేదనతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొనరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పని శంకర్ బాబు (55) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎన్ని దవాఖాన లు తిరిగిన వ్యాధి నయం కాకపోవడంతో మనోవేదనకు గురై శనివారం తెల్లవారుజామున తన ఇంటి పెరట్లోని రేకుల షెడ్డు కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.మృతునికి భార్య వసంత ఇద్దరు కుమారులు ఉన్నారు ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ మస్కూరి కాశీరాం కోరారు

# ముస్త్యాల గ్రామానికి ఎల్ఈడి లైట్లు మంజూరు చేసిన జిఎం



రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి సెంటర్ లైటింగ్ మరియు ఎల్ఈడి లైట్లు రామగుండం ఆర్జి 1 జిఎం లలిత్ కుమార్ శనివారం మంజూరు చేశారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన ముస్త్యాల గ్రామానికి వీధి దీపాల కోసం అడిగిన వెంటనే స్పందించి గ్రామానికి రెండు సెంటర్ లైటింగ్ పోల్స్ మరియు 40 ఎల్ఈడి లైట్లు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్ ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ, వార్డు సభ్యులు జిఎం లలిత్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి సహాయం

మంథని రూరల్ ప్రభాతవార్త:

శ్వాసకోశ ఇబ్బందితో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు, ముంబై, స్థానిక బెస్తపల్లి గ్రామస్తులు కలిసి ఆర్థిక సాయం అందజేశారు. శనివారం మంథని మండలం బెస్తపల్లి గ్రామానికి చెందిన బోరే చిన్న లింగయ్య కుటుంబాన్ని శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు పరామర్శించారు. అనంతరం లింగయ్య కుటుంబ సభ్యులకు కమిటీ సభ్యులు, బెస్తపల్లి గ్రామస్తులు కలిసి రూ. 12, 400, 25 కిలోల బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి గ్రామ మత్స్యకారులు, కుల పెద్దలు ధర్మాజీ నగేష్, గ్రామ సర్పంచ్ అరిపల్లి పెద్ద శ్రీనివాస్, కూనారపు వెంకటేశం, గుమ్మల చిన్న రాజేశం, ధర్మాజీ ఓదేష్, మేడి వెంకటేష్, కట్టకాడి బోరె రాజేశం, తదితరులు పాల్గొని సహాయం అందించారు.



# ఎన్నికల్లో వచ్చిన హామీలను నిలబెట్టుకుంటాం

## పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం



కోరుట్ల, ప్రభాతవార్త :

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈనెల 11న జరిగిన పురపాలక సంఘం ఎన్నికల్లో కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారం అప్పగించిన కోరుట్ల పట్టణ ప్రజలకు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు పొందడానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంటు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర పౌరసరఫరాల భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోరుట్ల పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికల్లో మంచి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, పట్టణ పాలన బాధ్యత అప్పగించిన పట్టణ ప్రజలకు తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఎన్నికల సందర్భంగా పట్టణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. గతంలో శాసనసభ్యులుగా మంత్రిగా జువ్వాడి రత్నాకర్ రావు అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో పాటు కోరుట్ల పట్టణంలో జరిగిన అభివృద్ధిని చూసి పట్టణ ప్రజలు ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని గత బిఆర్ఎస్ పాలనా కాలంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని కేవలం కల్లబొల్లి మాటలు చెప్పి నాయకులు అధికారాన్ని అనుభవించారని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కోరుట్ల పట్టణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని జువ్వాడి కృష్ణారావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల, మెట్పల్లి పట్టణాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు నియోజకవర్గంలో ఇతర గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో బాధ్యత తీసుకొని అభ్యర్థుల గెలుపుకు అహర్నిశలు శ్రమించారన్నారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజీ సదానందచారి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సంగ లింగం, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్, చేట్పల్లి రంజిత్ గుప్తా, అబ్దుల్ ఖయ్యూం, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వేములవాడ జాతర 2026 ప్రత్యేక క్యాంపు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల బస్ స్టాండ్ లో మహాశివరాత్రి వేములవాడ జాతర 2026 ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతర క్యాంపును డిపో మేనేజర్ మనోహర్ కొబ్బరికాయ కొట్టి మొదటి జాతర స్పెషల్ బస్సును ప్రారంభించారు. డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ కోరుట్ల నుండి మహాశివరాత్రి వేములవాడ జాతరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. కోరుట్ల నుండి వేములవాడకు పెద్దలకు 120/ పిల్లలకు 70/ టికెట్ ధరలను నిర్వహించారు. మహిళలకు మహాలక్ష్మి ్ర పథకం కూడా వర్తించునని, ఇట్టి అవకాశాన్ని భక్త మహాశయులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాయమంతోనే ఆరోగ్యం

-ఏఎంసీ చైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య

-కాటారం యువకుడికి బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం

-మారపాక సాగర్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

తెలంగాణ బాడీ బిల్డర్స్ స్పోర్ట్స్ ఫిజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బెల్లంపల్లిలో నిర్వహించిన 'ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ 2026'లో కాటారం మండలానికి చెందిన యువకుడు మెరిశాడు. ఉమ్మడి నాలుగు జిల్లాల (వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్) పరిధిలో నిర్వహించిన సింగరేణి జిమ్ క్లాసిక్ పోటీల్లో కాటారం మండలకేంద్రంలోని 'హాడల్ జిమ్ సెంటర్' నుంచి మారపాక సాగర్ పాల్గొన్నారు.75 కేజీల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన సాగర్, బెంచ్ మెడల్ (మూడవ బహుమతి) కైవసం చేసుకున్నారు. ఈ ఘనత సాధించిన సందర్భంగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య మరియు పాలకవర్గ సభ్యులు సాగర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.."మన ఈ నాలుగు మండలాల పరిధి నుంచి మొట్టమొదటిసారిగా ఒక యువకుడు బాడీ బిల్డింగ్ విభాగంలో అవార్డు సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. సాగర్ భవిష్యత్తులో అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర మరియు దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి" అని ఆకాంక్షి ంచారు. నేటి యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, ఆరోగ్యం మరియు శరీర దారుఢ్యం కోసం ప్రతిరోజూ వ్యాయామం చేయాలని ఆమె సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్‌లు శ్రీనివాస్, తిరుపతి రావు, రమేష్, ఇర్షాద్, రామకృష్ణ, సడవలి, కార్యదర్శి షరీఫ్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కాటారం మండలంలో శివాజీ జయంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలు

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

కాటారం మండల విద్యాధికారిణీ ఐ.శ్రీదేవి విడుదల చేసిన పరిపత్రం ప్రకారం, ఫిబ్రవరి 19న జరిగే ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నారు. శివాజీ జాతీయోత్సవ కమిటీ, కాటారం వారి విన్నపం ఆధారంగా ఈ పోటీలు ఏర్పాటు చేయబడుతున్నాయని తెలిపారు. 'ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర'గా ఉంటుందన్నారు. దేశభక్తి భావాలను పెంపొందించి, మహానుభావుల చరిత్రపై అవగాహన కల్పించే లక్ష ్యంతో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. వ్యాసరచన (8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు), చిత్రలేఖనం (1 నుంచి 7వ తరగతి విద్యార్థులకు) పోటీలు పాఠశాలల్లో మంగళవారం వరకు పూర్తి చేయాలని తెలిపారు. ఉత్తమ విద్యార్థుల వివరాలు మండల విద్యాశాఖ కార్యాలయానికి సమర్పించాలని తెలియజేశారు. ప్రతి పోటీలో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులకు 19న శివాజీ జయంతి ఉత్సవ కమిటీ బహుమతులు ప్రదానం చేస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అందరు విద్యార్థుల పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు 'ఆదర్శ' విద్యార్థుల ఎంపిక

-అభినందించిన పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్-18 ఖోఖో పోటీల్లో జె.అభికుమార్, జె.శ్రీనందన్ అద్భుత ప్రదర్శన చేసి బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. కబడ్డీ విభాగంలో పీ.అభినవ్ తన నైపుణ్యంతో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హ్యాండ్ బాల్ పోటీల్లో జె.క్రిష్ణతేజ రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. ఎంపికైన ఈ నలుగురు విద్యార్థులు త్వరలో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన పీఈటీ కార్తీక్‌ను పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షి ంచారు.

## శ్రీ ముత్యాల పోచమ్మ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీలో గల శ్రీ ముత్యాల పోచమ్మ ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, కైంకర్య భక్తులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు శోభయమానంగా ముస్తాబావుతున్నాయి. గ్రామాలన్నీటి లోను భక్తి వాతావరణం నెలకొంది. దేవాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించి ఆకర్షనీయంగా తీర్చిదిద్దు తున్నారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి, వల్లంపెల్లి లోని ఉమా మహేశ్వర స్వామి, కొండాపూర్ లోని సంగమేశ్వర స్వామి, పోరుమాల్ల, తొంబర్రావు పేట శివాలయాల ఆలయ ప్రాంగణాలు ఆకర్షనియంగా తీర్చిదిద్దు తున్నారు. ప్రత్యేక ఆకర్షణగా తొంబర్రావు పేట లో పాలరాతి విగ్రహం కల్గిన శివాలయం భక్తులను ఆకట్టుకుంటుంది. మండలంలోనే ఈ ఆలయం ప్రత్యేక గుర్తింపు పొందింది. మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయం కమిటీలు చూసుకుంటున్నాయి. దర్శనం, ప్రసాదాల పంపిణి, త్రాగునీరు ఏరాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.



# లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షలపై అవగాహన శిక్షణ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



శ్రీ చైతన్య శ్రీనిధి విద్యా సంస్థలలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థులకు పరీక్షల పట్ల ఏ విధంగా సన్నద్ధం అవ్వాలి, ఎలా చదవాలి, చదివింది ఎలా వ్రాయాలి, అనేటువంటి అంశాల పై మూడు గంటలు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్రస్థాయి లీడ్ ఇండియా శిక్షణ సమన్వయకర్త తాడూరి శ్రీనివాస్ ఆచార్య గారు పిల్లలకు వివరించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థు భవిష్యత్తులో మీరు అనగా ఇక్కడ పిల్లలు. లక్ష్యాలు ఏ విధంగా. గొప్ప లక్ష్యాలు పెట్టుకోవాలి వాటిని నిజం చేయడానికి. తీసుకోవలసిన నైపుణ్యాలు. మరియు మంచి ఆలోచనపరమైన విషయాల పైన ఎలా మనసును కేంద్రీకరించాలి మనసును. ఎలా చదవాలి ఎలా వినాలి ఎలా పరీక్షలలో మంచి మార్కులు సాధించాలి అనేటువంటి. అనేక విషయాల పైన విద్యార్థి విద్యార్థులకు చెప్పడం జరిగింది ఇక్కడ పిల్లలు చాలామంది. మేము కూడా భవిష్యత్తులో గొప్ప లక్ష్యాలను సాధించి దేశానికి గర్వకారణంగా ఉంటామని చెప్పడం జరిగింది. ఇంకా ఒక మామూలు మనిషి మహా మనిషి ఎలా అవగలడు అనేటువంటి మానసిక శక్తి సామర్థ్యాల గురించి మరియు విద్యార్థి దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరిగింది విద్యార్థిని విద్యార్థులు చదివింది గుర్తుంచుకోవడం ఎట్లా మరియు పరీక్షలలో మంచి మార్కులు ఎలా సాధించాలి. అనేటటువంటి విషయాల పైన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ముసిపట్ల రాజేందర్ మాట్లాడుతూ. ఈ కార్యక్రమం చాలా బాగుందని పిల్లలలో మంచి మార్పు తీసుకొస్తుందని మంచి చెప్పడం జరిగింది. ఇంకా విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్నటువంటి అంతర్గత శక్తి వెలికి తీయడానికి ఈ శిక్షణ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్స్ పి.శ్రీనివాస్ ఏం.చిరంజీవి విద్యా సంస్థల డైరెక్టర్ మల్లేశం గౌడ్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘమాల, ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఓసిల మహా ధర్నాను విజయవంతం చేయాలి

## ధర్నా పోస్టరును ఆవిష్కరించిన ఓసి నేతలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఓసి ల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 23 న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఓసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్నలు తెలిపారు. ధర్నా పోస్టరును శనివారం ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య నాయకులు జగిత్యాల లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి, రాజన్న లు దేశవ్యాప్తంగా ఓసిల స్థితి గతులను అధ్యయనం చేసి జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. మాట్లాడుతూ అగ్రవర్ణాల్లోని ఆర్థికంగావెనుక బడి ఉన్నవారు రిజర్వేషన్లు లేమి కారణంగా అటు సంక్షేమ పథకాలఫలాలు ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పై రాజకీయ పబ్బం కోసం కొందరు ఆయా కులాల్లోని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద ఓసి లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అంబెడ్కర్ ఆలోచన విధ్దాన ప్రకారం వెనుకబడిన తరగతుల వారికి పదేళ్ళ వరకు రిజర్వేషన్లు అమలుచ్చేయాలని అంటే 70 ఏళ్ళు దాటినా వాటిని అలానే కంటిన్యూ చేయడం వల్ల ఓసిలకు తీరని అన్యాయం జరుగుతున్నదాన్నారు. జనరల్ స్థానాల్లో కూడా ఓసి లకు రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వక పోవడం వల్ల రాజకీయంగానూ వెనుక బడి పోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేసేందుకు జాతీయ ఈడబ్ల్యూఎస్ కమిషన్ను ఏర్పాటు చేయాలని కిషన్ రెడ్డి, మహంకాళి రాజన్నలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా ఓసి నాయకులు సిరిసిల్ల వేణుగోపాల్, సిరిసిల్ల రాజేందర్ శర్మ, సంత గౌతమ్ రెడ్డి, పుల్లూరి సత్యనారాయణ, మేతే ఉమాపతి శర్మ, కటకం చంద్రమోళి, అయిల్నేని స్వప్న రావు, దేవరశెట్టి జనార్దన్,బండారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో జగిత్యాల శ్రీచైతన్య విద్యార్థులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

శ్రీచైతన్య జోనల్ స్థాయి క్రీడలలో జగిత్యాల శ్రీచైతన్య విద్యార్థులు సత్తా






చాటారు.. జోనల్ పరిధి లో 16 బ్రాంచుల విద్యార్థులు పాల్గొనగా జగిత్యాల విద్యార్థులు వాలీబాల్ కోకో, కబడ్డీ, చెస్ , క్యారమ్,100 మరియు 400 మీటర్ల పరుగు పందెం త్రో బాల్ ,తదితర పోటీల లో పాల్గొని ప్రతిభ చూపారు . విద్యార్థులను శ్రీ చైతన్య సంస్థల డైరెక్టర్ లు మలపాటి శ్రీధర్, శ్రీవిద్య, సెంట్రల్ అకాడమి క్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సదాశివరెడ్డి, ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ సచిన్, వైస్ ప్రిన్సిపాల్ సారిక, బ్రాంచ్ 1,2 క్రీడ ఉపాధ్యాయులు అభినందించారు

# నేత్రదాత రవికిరణ్‌కు ఘన నివాళి

కుటుంబసభ్యుల నిర్ణయం సమాజానికి ఆదర్శం

మాజీ జెడ్పీటీసి రమణారెడ్డి

**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లోని గోకుల్ నగర్ కు చెందిన బాదం లక్ష్మీ ృ సత్యం కుమారుడు బాదం రవికిరణ్ మృతి చెందగా నేత్రాలు దానం చేయడం సమాజానికి ఆదర్శమని మాజీ జెడ్పీటిసి గంట వెంకటరమణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం రవికిరణ్ సంతాప సభ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణరెడ్డి మాట్లాడుతూ.. దుఃఖ సమయంలో కూడా రవికిరణ్ కుటుంబ సభ్యులు తీసుకున్న నేత్రదానం నిర్ణయం చాలా గొప్పదని అన్నారు. ఒక మనిషి ఈ లోకంలో లేకపోయినా, ఆయన కళ్ల ద్వారా మరో ఇద్దరు ఈ ప్రపంచాన్ని చూడగలగడం నిజంగా మహోన్నతమైన సేవ అని పేర్కొన్నారు. సమాజానికి ఇది ఆదర్శంగా నిలిచే నిర్ణయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మృతుడు రవి కిరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి , నూక రమేష్ , ఒర్రె సదయ్య, వార్డ్ సభ్యులు గోనె రాము , బనక అంజయ్య , సమ్మయ్య , బాలయ్య, మోహన్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# జూపిటర్ విద్యార్థుల అక్షర విజయం

-ముత్యాల్లాంటి అక్షరాలతో రాష్ట్ర స్థాయి గుర్తింపు

-లూసిడా హ్యాండ్‌రైటింగ్ పోటీల్లో మెరిసిన స్టూడెంట్స్

-హైదరాబాద్‌లో పురస్కారాల పంట

-పొఫెసర్ కోదండరామ్ చేతుల మీదుగా అవార్డులు

జూలపల్లి,ప్రభాతవార్త:




అక్షర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక లూసిడా చేతిరాత రాష్ట్ర స్థాయి పోటీల్లో జూపిటర్ హై స్కూల్ విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభను చాటి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారు.ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 9వ తరగతి విద్యార్థిని జి.హన్విత, 6వ తరగతి విద్యార్థిని కే. హన్విత సాయి శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ ట్రస్ట్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించబడ్డారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కోదండరామ్ చేతుల మీదుగా విద్యార్థినులు ప్రతిభా పురస్కారాలను అందుకోవడం విశేషం.ఈ సందర్బంగా విద్యార్థుల అందమైన చేతిరాతను, వారి పట్టుదలను కోదండరామ్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ గర్వకారణమైన కార్యక్రమంలో జూపిటర్ పాఠశాల కరెస్పాండంట్ అందే కుమారస్వామితో పాటు పాఠశాల మేనేజ్మెంట్ ప్రతినిధులు కూడా పాల్గొని విద్యార్థుల విజయానికి సంఘీభావం తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయికి ఎదగగలరని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆధునిక కాలంలో డిజిటల్ పరికరాల ప్రభావం పెరిగినప్పటికీ, చేతిరాత ప్రాముఖ్యతను చాటిచెప్పిన జి.హన్విత, కే.హన్విత సాయిలను తోటి విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రశంసలతో ముంచెత్తారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి రాష్ట్ర స్థాయి వేదికలపై మెరవడం నిజంగా అభినందనీయం అని పలువురు కొనియాడారు.

# చాక్‌పీస్‌పై శివలింగాన్ని మలిచిన కళాకారుడు రజనీ కాంత్

ఓదెల,ప్రభాతవార్త:



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన ప్రభుత్వ చిత్ర కల ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ తన ప్రత్యేక ప్రతిభను మరోసారి చాటుకునేలా చాక్పీస్ పై 1.3 సెంటీమీటర్ల ఎత్తు, 1.5 సెంటీమీటర్ల వెడల్పు కలిగిన శివలింగాన్ని సాధారణ చాక్ పీస్ పై గుండు పిన్ను సహాయంతో సుమారు గంటన్నర పాటు శ్రమించి సూక్ష ్మ రూపంలో మలిచారు అత్యంత నైపుణ్యం ఓర్పు ఏకాగ్రతతో రూపొందించిన ఈ కళాఖండం మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఇంతకుముందు శివరాత్రి సందర్భంగా చాక్పీసులతో1.5 సెంటీమీటర్ల ఎత్తు ఉన్నటువంటి 109 శివలింగాలను తయారు చేసి ప్రపంచంలోని అతి చిన్న జాతీయ జెండాను తయారుచేసి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనమని గ్రామీణ ప్రాంతం నుండి వెలుగొందుతున్న ఈ కళాకారుడు తన సృజనాత్మకతతో యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న రజనీకాంత్ కు స్థానికులు అభినందనలు తెలిపారు

# మెట్ పల్లి బల్దియా పీఠం బీజేపీదే..!

మెట్‌పల్లి వార్త



**మైనారిటీ కౌన్సిలర్ కు వైస్ ఛైర్మన్ పదవి..!**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,**

**రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో నమ్మకంతో అధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్య వాదాలు తెలుపుతున్నామని, పట్టణ సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మెట్ పల్లి పట్టణంలో తమ అంచనా ప్రకారం 26 వార్డులకు 14 వార్డులు గెలుస్తాం అనుకున్నామని, కానీ పది స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. బీజేపీ గతంలో మెట్ పల్లికి కంచుకోటగా ఉందని, ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ రావు 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ వర్గ ప్రజలు బీఆర్ఎస్ కు మొగ్గు చూపారని, ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందని పేర్కొన్నారు. కాగా మెట్ పల్లిలో తమతో కలిసి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి సహకరించే మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఇతర ఏ పార్టీ కూడా మైనారిటీలకు వైస్ చర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని తెలిపారు. ధర్మపురి అరవింద్ నేతృత్వంలో తమకు సహకరించే మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి ఏర్పాట్లు పూర్తి

**మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్**





***మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:*** మెట్ పల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మెట్పల్లి ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గం ఎన్నిక ఏర్పాట్లను కమిషనర్ తో కలిసి పరిశీలించారు. మున్సిపల్ కార్యాల యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి.మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, డీఈవో నాగేశ్వరరావు, టిపిఓ రాజేంద్రప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్, టిఎంసి సోమిడి శివ సిబ్బంది వెంకటేష్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలి

**చైర్మన్ ఎన్నికలో బిఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు ఉండదు.**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.**



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి, కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని,మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎన్నిక విషయంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఏ పార్టీకి మద్దతు ఇవ్వరని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే సంజయ్ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడం పట్ల కొంత నిరాశ వ్యక్తం చేసినప్పటికీ,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎంతో కష్టపడి,నిబద్ధతతో పని చేశారని పేర్కొన్నారు.ప్రతి వార్డు లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులు,కార్యకర్తల సేవలను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే, మెట్‌పల్లి,కోరుట్ల పట్టణాలలో గెలుపొందిన నూతన కౌన్సిలర్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించాలని సూచించారు. పట్టణాల అభివృద్ధి దిశగా కౌన్సిలర్ లు కృషి చేయాలని, తాగునీరు, పారిశుద్ధం, రహదారులు,మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అలాగే పార్టీలకు అతీతంగా,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని నూతన కౌన్సిలర్లకు సూచించారు.ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి యొక్క ముఖ్య బాధ్యత అని,ఈఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్తకు ఎమ్మెల్యే హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పార్టీకి అండగా నిలిచి,ప్రజలకు సమాచారాన్ని చేరవేసిన పాత్రికేయ మిత్రులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.భవిష్యత్తులో మెట్‌పల్లి,కోరుట్ల పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని,ప్రజల ఆశయాల సాధన కోసం ఎల్లప్పుడూ తాము అందుబాటులో ఉంటామని,ప్రజల సేవలో ముందుంటా మని తెలిపారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి,ఎలాల దశరథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సాంఘిక శాస్త్ర ప్రతిభ కనబరిచిన విద్యార్థిని


**ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :**



హైదరాబాద్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షల్లో గోదూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని తోట రూప్లాష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎనిమిదవ స్థానం సాధించింది. ఈ విజయం పాఠశాలకు గర్వకారణమై, గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది అని ఎంఈఓ మధు కొనియాడారు. సాంఘిక శాస్త్ర విభాగంలో నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీలో రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నారు. అలాంటి పోటీలో రూప్లాష తన కృషి, పట్టుదల, విద్యాపట్ల ఉన్న నిబద్ధతతో విశిష్ట ఫలితాన్ని సాధించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి మధు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జోగ శివకళ్యాణ్, విద్యార్థిని రూప్లాషను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయ బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రూప్లాష విజయంతో పాఠశాల విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. క్రమశిక్షణ, కృషి, సరైన మార్గదర్శకత్వం ఉంటే విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయస్థాయిలో కూడా రాణించగలరని ఈ విజయంతో మరోసారి రుజువైంది అని పేర్కొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**



పట్టణంలోని అరవింద నగర్ శ్రీ అభయాంజనేయ ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల మధ్య కన్నుల పండుగగా బ్రహ్మ.శ్రీ తిగుళ్ల విషు శర్మ గారిచే ఘనంగా జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం తదనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందిలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బి జె పి కౌన్సిలర్లను సన్మానించిన బోగ శ్రావణి. ..

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**

జగిత్యాల్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లుగా నూతనంగా విజయం సాధించిన 5వ వార్డ్ కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ ,42వ వార్డ్ కౌన్సిలర్ నిమ్మల నాగరాజు ,49వ వార్డ్ కౌన్సిలర్ సిరిపురం శ్రీలత శ్రీనివాస్ లు శని వారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలవగా వారిని శాలువాతో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో రంగు గోపాల్,అది మల్లరెడ్డి,మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి 50శాతం సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. సబ్సిడీ ద్వారా మంజూరైన ట్రాక్టర్ కల్టీ వెటర్లు, తైవాన్ బ్రష్ స్ప్రేయర్, బ్రష్ కట్టర్ పనిముట్లను ఆయా రైతులకు అందజేశారు. రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంజూరైన సబ్సిడీ పనిముట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సబ్సిడీ ద్వారా పనిముట్లు రాని రైతులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసుకున్న పక్షంలో వారికి మంజూరి కానునట్లు



వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్, వ్యవసాయ అధికారి సల్లావుద్దీన్, విస్తీర్ణ అధికారులు అజయ్ కుమార్, ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎడబోయిన ప్రభాకర్, రాజనర్సు, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య తో పాటు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నివారణకు విచిత్ర రూపం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



గ్రామాల్లో ఉన్న కోతులను తరిమికొట్టడానికి సర్పంచులు నానా తంటాలు పడుతున్నారు. మండలములోని దాచారం గ్రామంలో సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు శనివారం గ్రామానికి చెందిన వ్యక్తితో ఎలుగుబంటి వేశాధారణ వేయించి కోతులను గ్రామము నుండి తరిమికొట్టె ప్రయత్నం చేశారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న భాదలను దూరం చేయడానికి ఈ విచిత్ర ప్రయత్నం చేశామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు పెట్టుబడి సాయమందించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

రాష్ట్ర రైతులకు ప్రభుత్వం వెంటనే పెట్టుబడి సాయం అందించాలని



బిజెపి మండల అధ్యక్షులు అనిల్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచిందన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయ గౌడ్,జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ, నాయకులు పినికాసి అనిల్,తుమ్మలపెల్లి కమలాకర్ రావు ,పిల్లి గోపాల్ పాల్గొన్నారు.

## నేడు మహాశివరాత్రిపరకాల డివిజన్ లో ముస్తాబైన శైవక్షేత్రాలు

**(పరకాల ప్రభాత వార్త )**



హిందువుల పండుగలలో మహాశివరాత్రి ప్రశస్త్యమైనది. శివ భక్తులకు అత్యంత పర్వదినమైన శివరాత్రి చాంద్రమాన లెక్కింపు ప్రకారం మాఘమాసం కృష్ణపక్ష చతుర్దశి రోజు వస్తుంది. ఏటా మాఘ బహుళ చతుర్దశి రోజు చంద్రుడు శివుని నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనపుడు వస్తుంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణం చెబుతున్నది. శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు.. మహా శివరాత్రి పండుగ రోజు అన్ని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, పవిత్రమైన లింగోద్భవ పూజ నిర్వహిస్తారు. ఒక రోజంతా ఉపవాసం, రాత్రంతా జాగరణ చేస్తారు. శివ భక్తులు తెల్లవారుజామున లేచి, స్నానం చేసి, పూజలు చేసి, ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేసి మరునాడు భోజనం చేస్తారు.రాత్రి అంతా శివపూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలీలా కథాపారాయణాలు జరుపుతారు. శివాలయాల్లో ఉత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తారు. ఓం నమశ్శివాయ మహా పవిత్ర మంత్రాన్ని పఠిస్తారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల డివిజన్ లోని అన్ని శైవక్షేత్రాలు, శివాలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోని శివాలయం , చెన్నకేశ్వర ఆలయం,గుడిమిట్ట రాజరాజేశ్వర ఆలయం, భవానీకుంకుమేశ్వర ఆలయాలు విద్యుత్ దీపాలతో అలం కరించారు.

## ఒక్కటి నుంచి... పదమూడు దాకా

**(పరకాల ప్రభాత వార్త )**

పరకాల పురపాలక ప్రజలు ప్రస్తుతం ఎన్నికల్లో వినూత్న తీర్పునిచ్చారని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గత పురపాలక మండలిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం నుండి పదమూడుకు పెరగడం గమనార్హం. దాంతో చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను అధిష్టించేందుకు మార్గం సుగమం అయింది. పరకాల పురపాలక మండలిలో మొత్తం 22 కౌన్సిలర్ వార్డు స్థానాలు ఉన్నాయి. గత పాలక వర్గంలో బిఆర్ఎస్ 16 స్థానాలు, బిజెపి 5 స్థానాలు, కాంగ్రెస్ ఒక్క స్థానంలో ఉన్నాయి. ఆనాడు చైర్మన్ పీఠాన్ని అధిష్టించిన బిఆర్ఎస్ ప్రస్తుతం విపక్షంగా మాత్రమే మిగిలింది. అధికార కాంగ్రెస్ పార్టీ పరకాల పురపాలకంలో కీలక పాత్ర పోషించేందుకు గానూ మెజార్టీని సంపాదించుకుంది. ప్రస్తుత ఎన్నికల్లో కనిపిస్తున్న విచిత్రం ఏమిటంటే అటు తరిగిన స్థానాలు, ఇటు పెరిగాయని చర్చ కొనసాగుతోంది. ఈ ఎన్నికలలో గెలుపు సాధించడానికి అభ్యర్థులు నానా తంటాలు పడడం పలువురిని విస్మయ పర్చడం గమనార్హం.ఓటుకు రూ. 2000 వేల నుంచి రూ. 7 వేల దాకా అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి తాంబులాలు అందించినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా పరకాల పురపాలక సంఘం చైర్మన్ పదవిని వైస్ చైర్మన్ పదవిని ఆశించే వ్యక్తులే పోటాపోటీగా ఎన్నికల్లో ఖర్చుకు వెనుకాడ లేదనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. ఇంకోమాట ఏమిటంటే గత పాలక మండలిలోని వారు కూడా ప్రస్తుత పురపోరులో ఉన్నప్పటికీ కొందరికి జయాపజయాలు మిగిలాయి. కాగా బిఆర్ఎస్ పాలనలో కన్నా కాంగ్రెస్ పాలనలోని పరకాల పురపాలకం ఆశించినంత అభివృద్ధి చెందాలని ప్రజలు ఆకాంక్షి స్తున్నారు. ఎందుకంటే పురపాలక మండలి ఏర్పడినప్పటి నుంచి గెలుపు పొందిన వారు ఆయా కౌన్సిలర్ వార్డులను పట్టించుకోలేదని, కేవలం పదవికి మాత్రమే పరిమితమయ్యారనే ఆరోపణలు కోకోల్లలుగా ఉన్నాయి. దానికితోడు పురపాలకంలోని అధికార వర్గం కూడా ప్రజా సమస్యల పట్ల ఎప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇది పురపాలనకు నిదర్శనమని పరకాల జనం ఆరోపించడం విశేషం.




## బిఆర్ఎస్ నేత కు బర్డే విషెస్ తెలిపిన కేటీఆర్


**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బండి దేవేందర్ యాదవ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హైదరాబాదు నందిని నగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు బండి దేవేందర్ యాదవ్ కు కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేటీఆర్ ను కలిసిన వారిలో సిరిసిల్ల ఫ్యాక్స్ మాజీ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్,బండి అభిరామ్,బండి స్వామి తదితరులున్నారు.

## జాతరకు ముస్తాబైన శివాలయాలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో శివరాత్రి సందర్భంగా దేవాలయాలు ముస్తాబయ్యాయి. వల్లంపట్ల గ్రామంలో ఉన్న శివాలయంలో ఆదివారం ఉదయం అభిషేకములు, అర్చనలు, సాయంత్రంహోమము,గండా దీప ప్రజ్వలన,పండ్ల వితరణ,లింగోద్భవ సమయములో అభిషేకములు,సోమవారం శివపార్వతుల ఎదుర్కొలు,కళ్యాణం,అన్నదానం,ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ పేర్కొంది. రెండు రోజులుగా జరిగే ఉత్సవానికి భక్తుల సౌఖర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## అంగన్ వాడి పిల్లలకు ఏక రూప దుస్తులు పంపిణి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



కేంద్రంలోచిన్నారులకు సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ శనివారం ఏక రూప దుస్తులు అందించారు.ప్రభుత్వం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం సంతోషం అన్నారు.పిల్లల పట్ల అంగన్ వాడి ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,మరియు వార్డు సభ్యులు గొల్ల కమిటీ మల్లవ్వ శంకర్,సంగెం ముత్తవ్వ,బొల్లారం ప్రసన్న కుమార్, అంగన్వాడీ టీచర్ మంజుల,సహాయకురాలు సత్తవ్వ లు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

- ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రోత్సాహకం
- తుంగూరు జై గణేష్ యూత్ సభ్యులు

బీర్‌పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన యూత్ సభ్యులు గ్రామంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తుంగూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంసిద్ధంగా ఉండడానికి వారిని ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సాహకంగా పరీక్షలకు సంబంధించిన సామాగ్రి ని యూత్ సభ్యులు వారి స్నేహితుడు దివంగత సునీల్ స్మారకార్థం, గ్రవిద్యార్థులకు పరీక్షల రాసేందుకు అవసరమైన ఎగ్జామ్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జై గణేష్ యూత్ అధ్యక్షులు లక్కకుల వెంకటేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఉద్దేశంతో వారిని ప్రోత్సహించాలని ఉత్తమ ఫలితాలు సాధించడానికి వారికి తోడ్పాటును అందించడానికి ఈ కిట్లను అందజేసినట్లు తెలిపారు. సునీల్ గారి జ్ఞాపకార్థం ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని



భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు పాల్గొంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రభుత్వ పాఠశాల ఉన్నతికి పాటుపడాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమకు వీలైనంతగా ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై గణేష్ యూత్ ప్రతినిధులు:లక్కకుల వెంకటేష్ (అధ్యక్షులు)పొన్నమ్మల నాగరాజు (జనరల్ సెక్రటరీ)కంది అజయ్ (సోషల్ మీడియా కన్వీనర్)సభ్యులు: విష్ణు, ప్రణీత్, నందు, రిషి, నవదీప్, మధు, తేజ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని యూత్ సభ్యులు ఆకాంక్షి ంచారు.

# వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:





సర్వైకల్ క్యాన్సర్ నివారణను వ్యాక్సిన్ తో చెక్ పెట్టవచ్చని, వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు. స్థానిక ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల శాఖ మరియు జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. గైనకాలజీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి శ్రీలత మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు. ఐఎంఏ జగిత్యాల కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని కోరారు. జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో ఈరోజు జరిగిన వ్యాక్సినేషన్ లో 56 మంది బాలబాలికలు, పురుషులు మరియు మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ వైద్యులు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణమే వైభోగమే

- -కన్నుల పండుగగా దుబ్బ రాజన్న కళ్యాణం
- -పట్టువస్త్రాలు సమర్పించిన కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతులు



సారంగాపూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా లో ని ప్రముఖ శైవ క్షేత్రం ఐన పెంబట్లకోనాపూర్ గ్రామంలో దుబ్బ రాజన్న జాతర లో భాగంగా దుబ్బరాజన్న కళ్యాణం వేడుకలను కమనీయంగా రమణీయంగా కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతులు, అది దంపతులు దుబ్బరాజన్నకు పట్టు వస్త్రాలు, తలబ్రాంలు, సమర్పించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో వేద బ్రహ్మోత్తముల మధ్య మంత్రాల మధ్య కళ్యాణోత్స వం నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దుబ్బ రాజన్న ఆలయంలో జిల్లా కలెక్టర్ దంపతులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంచనియా ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రఘు చందర్, సీఐ సుధాకర్, తెలిపారు ఆలయ కార్యనిర్వాహణ అధికారి అనూష, వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, తహశీల్దార్ వాహిదోద్దిన్, ఎస్సై గీత, ఎంపీడీఓ సలీం, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జగిత్యాల వార్త

## వాసవి హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు

-బహుమతి ప్రదానం చేసిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని వాసవి హైస్కూల్‌లో వార్షిక క్రీడోత్సవం-2026 వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ వాతావరణంలో విద్యార్థుల క్రీడా ప్రతిభకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలలో భాగంగా వివిధ విభాగాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రతిభ చాటారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ విద్యార్థులు కూడా పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్, ప్యాక్స్ మాజీ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొడ్డెల్లి భరత్, గోల్కొండ రాజు, అజయ్ రెడ్డి, చింటు, జలంధర్, నవీన్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్లను కోఆప్షన్ మెంబర్లుగా నియమించాలి

సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పిల్లల నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా, డివిజన్ల ప్రతినిధులకు జిల్లా లోని మున్సిపాలిటీల్లో కో అప్షన్ మెంబెర్స్ గా నియమించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం అసోసియేషన్ జిల్లా కార్యా లయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా డే కేర్ సెంటర్ల ప్రారంభం సందర్భంగా మున్సిపల్ చట్టం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ సిటిజెన్లకు కో అప్షన్ మెంబెర్లుగా నియమిస్తామన్నారని, జిల్లాలోని జగిత్యాల, రాయికల్, మెట్ పల్లి, కోరుట్ల, ధర్మపురి మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎంపిక సందర్భంగా కో అప్షన్ మెంబర్ల నియామకాల్లో మా అసోసియేషన్ ప్రతినిధులకు ప్రాధాన్యత నివ్వాలని మంత్రిని, ఎమ్మెల్యేలను, పార్టీ ల భాద్యులను కోరారు. ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, కోశాధికారి ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, ఎం. డి. యాకూబ్, సత్యనారాయణ, బాలయ్య కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, ధర్మపురి అధ్యక్షులు గంగాధర్, కరుణ, విజయలక్ష్మి, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

### మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ఉన్నత విద్యలో రాణిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహం బాలికలతో మాట్లాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉన్నత విద్య వారధి వంటిదని,విద్యార్థులకు కీలమైన పదవ తరగతి వార్షిక



పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇందుకు విద్యార్థులు చదువుపై దృష్టి సారించి పరీక్షల్లో రాణించాలన్నారు. వార్షిక పరీక్షకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, అత్యంత కీలకంగా మారిన ఈ కొద్ది రోజులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు అవగాహనతో ప్రణాళికాబద్ధంగా చదవాల్సిన అవసరం ఉందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవాలని ఆయన సూచించారు. గణితంలో ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశాలు ఎక్కువన్నారు.చాలా మంది విద్యార్థులు గణతశాస్త్రమంటేనే బెంబేలెత్తిపోతుంటారని, విద్యార్థులు భయాన్ని వీడి గణితంపై శ్రద్ధ పెట్టాలన్నారు. సూత్రాలతో సాధన చేస్తే గణితంలో ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు పదవ తరగతి పరీక్షల కోసం కష్టపడి చదివాలని ఆయన కోరారు. పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధిస్తే నగదు రివార్డుతోపాటు దుస్తువులు అందజేస్తానని హామీ ఇచ్చారు.

## సమైక్యత శిబిరానికి అల్ఫోర్స్ విద్యార్థిని

**కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:**

జాతీయ సమైక్యత శిబిరానికి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ రాగుల హరిణి, శాతవాహన యూనివర్సిటీ



తరఫున ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.ఫిబ్రవరి 17 నుంచి 23 వరకు కేరళలోని మరియన్ కాలేజ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కొట్టాయంలో నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు స్వచ్ఛభారత్ తో పాటు వివిధ సృజనాత్మకత అంశాలపై శిక్షణ అందిస్తారన్నారు. భాష, భావవ్యక్తీకరణను మెరుగుపరచడంతో పాటు బృంద చర్చలు నిర్వహిస్తారని చెప్పారు. జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థిని రాగుల హరిణిని, కళాశాల కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి ఎన్. రజిత, అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

## విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

పుల్వామాలో ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ, దాడుల్లో మృతి చెందిన



అమరవీరులకు నివాళులు అర్పిస్తూ శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలోని ట్యూషన్ స్పాట్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులు దాడుల్లో మృతి చెందిన అమరవీరుల చిత్రపటాలతో, కొవ్వొత్తులతో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన అమరవీరులకు ప్రతి భారతీయుడు కృతజ్ఞతగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల దుమ్ము నియంత్రణకు నీటి ట్యాంకర్లు ఏర్పాటు

**-- ఎస్ఐ తిరుపతి**

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి, చల్లూరు, కొండపాక గ్రామాల్లోని ఇసుక రీచ్ ల నుండి ఇసుక లారీలు పోవడం వలన విపరీతమైన దుమ్ము లేవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని జిల్లా మైనింగ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారికి శనివారం స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలియపరచగా స్పందించిన అధికారి ఐదు నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## బియ్యం అందజేత

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన శనిగరపు సుధాకర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించాడు. దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. అలాంటి పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఏదో ఒక విధంగా ఆదుకోవాలని వారికి సేవ చేయాలనే తలంపుతో నిస్వార్థంగా తన వంతుగా 50 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేసి తన గొప్ప మనసును మరొకసారి చాటుకున్నారు మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు. బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కార్యక్రమంలో నిశాంత్, శ్రీకాంత్, బాలయోగి, సుధీర్, వంశీ, అక్షయ్, పవన్, జోహార్ పాల్గొన్నారు.




కరీంనగర్ వార్త

## ఆడబిడ్డ జన్మించిన కుటుంబానికి 5016 అందజేత

### సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం లంబాడి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ క్పాట సంపత్ రెడ్డి సర్పంచ్ ఎన్నికల మ్యాన్ ఫెస్టో లోభాగంగా తమ ఐదు సంవత్సరాల పరిపాలన కాలం మొత్తం గ్రామంలో ఆడబిడ్డ జన్మించినట్లయితే వారి కుటుంబానికి తన స్వంత ఖర్చు తో 5016




రూపాయలను జన్మించిన పాప పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేస్తానని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన జెట్టి మానస శ్రీనివాస్ దంపతులకు జన్మించిన బేబీ పేరు మీద 5016 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ రూపంలో శనివారం రోజున అందజేయడం జరిగిందని సర్పంచ్ సంపత్ రెడ్డి తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ తన ఐదేళ్ల సర్పంచ్ పదవీ కాలం లో పాలక వర్గం, గ్రామస్తుల సహకారం తో గ్రామాన్ని మండలం లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు నల్లాల మధుసూదన్ రెడ్డి ,జెట్టి సంపత్, నాగెల్లి కళావతి, మంద లక్ష్మణ్, గ్రామ పెద్దలు, అనుమాండ్ల కనకరెడ్డి, రాజిరెడ్డి, కర్ర అశోక్ రెడ్డి, నందికొండ మల్లారెడ్డి, నల్లల రాజిరెడ్డి, జెట్టి లక్ష్మయ్య, కాటం రవీందర్ రెడ్డి, మందకిష్టయ్య, బందారుపల్లి రాజు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక శివాలయం వేడుకలకు సర్వం సిద్ధం...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని శివాలయం, నర్సింగాపూర్ లోని ఉమా మహేశ్వర ఆలయాలు నేడు జరిగే మహా శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు వీణవంక శివాలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్ శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి శివుణ్ణి దర్శించుకోగలరని ఆయన అన్నారు.



## ఎప్పటికీ ప్రజల పక్షానే నిలబడతాం

### బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరిశంకర్

**కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త :**

ఓటమితో సంబంధం లేకుండా ఎప్పటికీ ప్రజల పక్షానే నిలబడతామని,నగర ప్రజల సమస్యలపై రాజీ పడకుండా పోరాటం కొనసాగిస్తామని భారత రాష్ట్ర సమితి నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. శనివారం కరీంనగర్ ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని,నగరంలో క్రియాశీల ప్రతిపక్ష పాత్ర పోషిస్తామన్నారు. కార్పొరేషన్లో బీజేపీ సాధించిన 30 సీట్లలో 11 మంది మాజీ బీఆర్ఎస్ అభ్యర్థులేనని ఆరోపించారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇతర




మున్సిపాలిటీల్లో బీజేపీ పరాజయం పాలయిందన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన సంజయ్, అదే పార్టీకి చెందిన వారిని బీజేపీలో ఎలా చేర్చుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి రూ.50 లక్షలు ఖర్చు చేశారని ఆరోపించారు.ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు వెల్లడించాలన్నారు.ఎన్నికల వేళ కాంగ్రెస్,బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. మూడేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన టీటీడీ ఆలయ పనులు ఎందుకు ఆగిపోయాయో చెప్పాలన్నారు.కేంద్ర సహాయ మంత్రిగా నగరానికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, బిఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గద్దం ప్రశాంత్ రెడ్డి, చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, రాచకొండ నరేష్ అనుమల్ల ఉమాశంకర్, దూలం సంపత్, నాగుల కిరణ్ కుమార్, దుర్గం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ గడ్డపై.. ప్రతి ఓటరు ఒక.. ప్రశాంత్ కిషోరే..

## ఎన్నికలు ఏవైన.. ప్రజల తీర్పు విలక్షణము..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఓట్ల ద్వారా గెలుపొందిన నాయకులు ప్రజలకు సేవలకులమన్న విషయాన్ని విస్మరించి, ప్రజల పట్ల యాజమానుల వ్యవహరిస్తుండడంతో ప్రజలు జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక ఎన్నికలు వచ్చిన, సారవత్రిక ఎన్నికలు వచ్చిన సబ్బండ వర్గాల ప్రజలు ముందుగా గ్రామపంచాయితీ స్థాయిలో వార్డు సభ్యుడు, సర్పంచ్ అభ్యర్థులను నిశితంగా ఈ వ్యక్తి నాయకుడా..? ప్రజలకు సేవకుడా..? అన్న సునిశితమైన పరిశీలనతో రాజకీయ పార్టీలకు అతీతంగా అభ్యర్థులను ఎంచుకుంటున్నారు. మొన్న జరిగిన పంచాయితీ ఎన్నికలలో గానీ, నిన్న జరిగిన మున్సిపాలటీ ఎన్నికలలో గానీ, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల గ్రామీణ ప్రజలు రెండు మున్సిపాలిటీల పరిధిలోని ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి పార్టీలతో పాటు స్వతంత్ర్య అభ్యర్థులకు తమ ఓట్ల ద్వారా హుజురాబాద్ గడ్డపై ఉన్న ప్రతి ఓటరు.. రాజకీయ విశ్లేషకుడు, రాజకీయ పార్టీలకు వ్యూహకర్త ప్రజల ముందుకు పార్టీలను చేరువచేసే సంధానకర్త అయిన బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ (పికె) స్థాయిలో హుజురాబాద్ గడ్డ మీద ఉన్న ప్రతి ఓటర్ ఎన్నికలు ఏవైన ప్రజల తీర్పు మాత్రం విలక్షణంగా ఉంటుంది.

మొన్న జరిగిన పంచాయితీ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు. ఏ రాజకీయ పార్టీల రంగులు పులుముకున్న.. ఎన్ని రకాలైన ఆర్బాట ప్రచారాలు నిర్వహించిన ఆర్థికంగా ప్రజలను ప్రలోభాలకు గురి చేసిన ప్రజల తీర్పు మాత్రం.. నేను నాయకున్ని (లీడర్) అని కాలర్ ఎగురవేసే వారిని కాలగర్భంలోకి తొక్కేసి ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పట్టించుకునే మానవత విలువలు ఉన్న నామయకులేననే సేవకులుగా ఎంచుకుని ప్రజలు వారికి పట్టం కట్టారు. నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో రాజకీయ పార్టీల రంగులతో ఆ పార్టీల గుర్తులతో భిఫాంలు అంటుకున్న అభ్యర్తులు హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో బిఫాంలు పొందిన వారేక కాక, అనేకమమంతి స్వ్యంత్ర్య అభ్యర్థులు ఆల్ ఇండయా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలతో పాటు రెండు మున్సిపాలిటీల పరిదిలో సుమారు 350మంది అభ్యర్థులలో మున్సిపాలిటీల ఎన్నికలలో అభ్యర్థులు వీరోచిత పోరాటం చేసారు. ఈ ఎన్నికలలో జాతీయ, ప్రాంతీయ పార్టీల మంత్రులు ఆయా పార్టీల ఇంచార్జిలు ఇతర ప్రాంతాల నుండి ఎమ్మెల్యేలు రాజకీయ పార్టీల పరిశీలకులు హుజురాబాద్, జమ్మికుంట ఎన్నికలలో ఇక్కడనే మకాం వేసి ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఆ వార్డు ఇంచార్జిలకు ఎన్నో విధాల దిశానిర్దేశం చేసారు. నిత్యం వార్డులలో రాజకీయ పార్టీలతో సమానంగా స్వంతత్ర్య అభ్యర్థులు ఎక్కడ ఖర్చులకు బయపడకుండా ర్యాలీలు నిర్వహించారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీలు వారి అభ్యర్థుల గెలుపుకోసం వార్డులలో మీటింగ్‌లు, కార్నర్ మీటింగులు, ప్రధాన కూడళ్ల వద్ద బహరింగ సభలు భారీగానే నిర్వహించి, రెండు మున్సిపాలిటీల పరిధిలోని ఓటర్ దేవుళ్లను.. ఓటు ఉన్న మనిషికి కోటి దండాలు అంటూ వారిని మచ్చిక చేసుకోవడానికి, ఆ వార్డులలో ఆ మున్సిపాలిటిలలో చేపట్టబోయే అభివృద్ధి పనుల కోసం ఎన్నో.. ఎన్నెన్నో హామీలు ఇచ్చారు. అన్ని మదిలో పెట్టుకున్న ఓటర్‌లు 11వ తేదిన వారి గుండెల్లో ఉన్న గుర్తులపై సీరా చుక్కతో ఓటు ముద్రించి, రాజకీయ వ్యూహకర్త, విశ్లేషకుడు ప్రశాంత్‌కిషోర్ స్థాయిలో విలక్షణమైన తీర్పునిచ్చారు.

**2021 ఉప ఎన్నికలో ఓటర్లను ఎరగా చూపి..**

హుజురాబాద్ నియోజకవర్గంలో 107 గ్రామాల ఓటర్లను, రెండు మున్సిపాలిటీల ప్రజలను ఆనాడు వాళ్లను నాయకులుగా ఎన్నుకున్నందుకు 2021 అసెంబ్లీ ఉప ఎన్నికలలో అటు గ్రామాలలో, ఇటు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలు నమ్మకున్న నాయకులు, రాజకీయ పార్టీల ప్రలోభాలకు లోనై ఓటేసి ఎన్నుకున్న ప్రజలకు తెలవకుండా వార్డు మెంబర్లు, సర్సంచ్, ఉప సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, నఅటి సంఘధాల అధ్యక్షులు మున్సిపాలిటీలలని వార్డు కౌన్సిలర్లు, మున్సిపాలిటీల చైర్మన్‌లు కొందరు ప్రజలకు ఎలాంటి సమాచారం లేకుండా ఆ ప్రజలను అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఎర చూపి లఖలాది రూపాయలు దండుకున్నారన్న ఆరోపణలతో అనుమానం ఉన్నన నాయకులపై అసహనం పెంచుకున్న ఓటర్ దేవుళ్ల అటు పంచాయితీ ఎన్నికలలో, ఇటు మున్సిలిటీల ఎన్నికలలో రాజకీయ పార్టీల నాయకులు గుర్తులు వేవైన, పార్టీలు వేరైన ప్రజల ముందుకు వచ్చి ఆర్థికంగా, మద్యంతో ప్రలోభాలు పెట్టిన.. బంగారు, వెండి బహుతులు వారి ఇళ్లలో ఉపయోగపడే గృహోపకరణాలు, చీరలు, బియ్యం బస్తాలు ఎన్ని విధాల ప్రజలను మభ్యపెట్టిన 2021 నుండి ఓటర్ల గుండెల్లో దాచుకున్న బాధను, బరువును ఎన్నికల రజాకీయ వ్యూహాకరనత ప్రశాంత్ కిషోర్ ఆలోచన స్థాయిలో వేటాడి, వెంటాడి ఓటు అనే ఆయుదంతో తీర్పు ఇవ్వడంతో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన కాకలు తీరిన నేతల, మొన్నటి పంచాయితీ ఎన్నికలలో.. నేటి మున్సిపాలిటీల ఎన్నికలలో కనుమరైయ్యారు. రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చెప్పిన విదంగా ఓటు అనే అయుదంతో నీ ప్రజాస్వామ్యాన్ని నీవే కలకాలం కాపాడుకోవాలి. ఇదే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల విలక్షణమైన తీర్పు. ఇప్పటికైన ప్రజల ఓట్లతో గెలుపొందిన నాయకులు ప్రజలకు సేవకులమన్న విషయాన్ని గుర్తేరిగి ముందుకు సాగుతే రాజకీయ జీవితం పూలదారిలా ముందుకు సాగిపోతుంది.

# హుజూరాబాద్ వార్త



## "వార్త" దినపత్రిక కథనానికి స్పందన..

### స్ట్రాంగ్ రూం ఘటనపై న్యాయ విచారణ జరగాలి..

### ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

### మ్యాచ్ ఫిక్సింగ్‌లా కనిపిస్తున్న హుజురాబాద్ ఎన్నికల ప్రక్రియ

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో జరిగిన పరిణామాలు, ప్రజాస్వామ్య తీరుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయని, బ్యాలెట్ బాక్స్‌లు భద్రపర్చిన స్ట్రాంగ్ రూం తాళం వేసినప్పటికి దానికి సంబందించిన తాళం చెవి.. పోయిందన్న సాకుతో గడ్డపారలతో తాళాలు పగులగొట్టడం పలు అనుమానాలకు తావు ఇస్తుందని ఎన్నికల కౌంటింగ్ పూర్తి కాకముందే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాకు ఇన్ని సీట్లు వస్తాయి..? అన్ని సీట్లు వస్తాయి.. అని ముందుగానే ప్రకటించడం యాదృచ్ఛికం కాదని, ఎవరికి ఎన్ని సీట్లు వస్తాయో.. ముందే చెప్పడం అంటే ఇది సాధారణ రాజకీయ అంచనా కాదని, ఇది ఖచ్చితంగా మ్యాచ్ ఫిక్సింగ్‌గా కనిపిస్తుందని, దీనిపై సమగ్ర న్యా విచారణ జరిపించాలని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి విలేరుల సమావేశంలో జిల్లా ఎన్నికల సంఘాన్ని ఆయన డిమాండ్ చేసారు. శనివారం వార్త దినపత్రికలో ప్రచురితమైన "స్ట్రాంగ్ రూంకు తాళం వేసితిరి.. తాళం చెవి పోగొడ్తిమి.." కథనానికి రాజకీయ పార్టీలు, జిల్లా అధికార యంత్రాంగం స్పందించారు. ఈ సంఘటనపై శనివారం సాయంత్రం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అధికారుల తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ నేతలు ముందుగా వెల్లడించని స్థానాలే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా రావడం. ఇది ప్రజల్లో పలు అనుమానాలు పెంచుతుందని ఎమ్మెల్యే కౌశిక్ ఆరోపించారు. స్ట్రాంగ్ తాళాలు పగులగొట్టడం.. సీసీ కెమెరాల ఫోటేజి తొలగించడం లాంటి సంఘటనలు పరిశీలిసే.. అనుమానాలు బలపడుతున్నాయన్నారు. ఒక్కరోజు వ్యవధిలోనే స్ట్రాంగ్ రూం తాళాలు పోయినవని, ప్రచారం చేయడం అధికారుల పనితీరు వారి నిర్లక్ష్యం స్పష్టమవుతుందన్నారు. ఒక్కరోజు స్ట్రాంగ్ తాళాలు కాపడలేని అధికార యంత్రాంగం, పోలింగ్ బాక్స్‌లు ఎలా భద్రంగా ఉంటాయని అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికల ప్రక్రియలో అధికార యంత్రాంగం నిష్పక్షపాతంగా చేయవల్సిన పనులను నిర్లక్ష్యంతో చేయడం వల్ల ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయని ఇంత వరకు ఎన్నికల అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసారు. నియోజకవర్గం ప్రజల కోసం ప్రశ్నిస్తున్న పోలీసు అధికారులు, ఎన్నికల యంత్రాంగం ఎవరి కోసం పనిచేస్తుంది..? ప్రజల కోసమా..? లేదా ఒక పార్టీకోసమా..? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలు అంటేనే అది ప్రజల తీర్పు.. ఆతీర్పును ఎవరైన ప్రభావితం చేయడానికి ప్రయవ్నిస్తే.. అది ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ సంఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాతమైన న్యాయవిచారణ జరిపి సీసీ ఫుటేజ్‌ల డేటాను రికవరీ చేయాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు వర్దినేని రవీందర్‌రావు, గందె శ్రీనివాస్, మహిళా సంఘం నాయకురాలు సుశీల, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొండాల్ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.







# జమ్మికుంటలో.. దారి తప్పిన కారు..

## కాంగ్రెస్ శిబిరంలో ఇద్దరు బిఆర్ఎస్ కౌన్సిలర్లు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ఈ మధ్యకాలంలో జాతీయ, రాష్ట్ర రహదారులు తెలియకున్న విద్యావంతులు సామాజిక మాద్యామాలలో గూగుల్ మ్యాప్‌ల ద్వారా వందలాది కిలోమీటర్లు వాహానాలలో ప్రయాణిస్తున్న తరుణంలో దారితప్పిన వాహానాలు వాగులలో, చెరువులలోకి దూసుకెళ్లిన సంఘటనలు మనం అప్పుడప్పుడు చూస్తుంటాం.. ఇక్కడ ఇంచుమించు ఇదే జరిగిందని కరీనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ భిఫాంపై గెలుపొందిన అభ్యర్థులు కనిపించకుండపోయి కాంగ్రెస్ రాజకీయ శిబిరంలో ఉన్నట్లు జమ్మికుంట పట్టణంలో షికార్లు పుకార్లు చేస్తున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంట మున్సిపాలిటీలలో ఈ నెల 11న ఎన్నికలు జరుగగా 13వ తేది శుక్రవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ లెక్కింపు ఫలితాలలో అధికార కాంగ్రెస్ పార్టీ 10 స్థానాలు రాగా, బిఆర్ఎస్ పార్టీకి 12స్థానాలు, బిజెపి పార్టీకి 4 స్థానాలు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 1 స్థానం, 3 స్వతంత్ర్య అభ్యర్థులు విజయం సాధించారు. ఇంత వరకు బాగానే ఉంది. రాజకీయ వ్యూహా, ప్రతివ్యూహాలలో భాగంగా గెలుపొందిన ఎవరి అభ్యర్థులను ఆ పార్టీ వారు రాజకీయ శిబిరాలకు తరలించుకునే సమయంలోజమ్మికుంటలో కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీల నాయకుల మధ్య ఘర్షణలు.. తోపులాటలు, వాగ్వాదాలు, తీవ్రస్థాయిలో చోటు చేసుకోవడంతో పోలీసుల జోక్యం అనివారర్యమైంది. దీనితో సమస్య సద్దుమనిగింది. ఇంతలో ఏమైందో.. ఏమో కానీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 12మందికి గాను, ఇద్దరు అభ్యర్థులు కనిపిచకపోవడంతో కారు గుర్తుపై గెలిచిన ఈ రెండు వార్డులు ఏమై ఉంటాయని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అర్దరాత్రి వరకు గాలింపులు జరిపారు. ఇంతలో కాంగ్రెస్ పార్టీ శిబిరానికి జమ్మికుంట నుండి రెండు కార్లు దారి తప్పి.. లేదా తెలిసి ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ పార్టీ రాజకీయ శిబిరానికి బిఆర్ఎస్ కౌన్సిలర్లు వెళ్లినట్లు జమ్మికుంట పట్టణంలో అర్దరాత్రి ఉండే పట్టణ ప్రజలు రాజకీయ పరిశీలకులు ఆనోట, ఈ నోట పట్టణంలో పెద్ద సంచలనం రేగింది. బిఆర్ఎస్ పార్టీ అదినేతలు సకాలంలో స్పందించి వారి పార్టీ గుర్తులపై గెలిచిన అభ్యర్థులను కంటికి రెప్పలా కాపాడుకుని ఉంటే.. ఇదంతా జరిగేది కాదని మరికొందరు అంటున్నారు. "చెరపకురా.. చేడేవు.." పెద్దలు అన్నట్లుగా ఎన్నికల ముందు కాంగ్రెస్ అభ్యర్థిని వేటాడి, వెంటాడి బిఆర్ఎస్ పార్టీ నేతలు పట్టణానికి చెందిన ఒక ప్రముఖ వైద్యున్ని బిఆర్ఎస్ పార్టీలోకి తీసుకెళ్లి కండువా కప్పడంతో.. దీనికి ప్రతికారంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ పనిచేసి ఉంటారని మరికొందరు అంటున్నారు. ఎన్నికలకు ముందే పట్టణంలో స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటి చేసిన వారు రాజకీయ వ్యూహా, ప్రతివ్యూహాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో ఒక అవగాహన కుదుర్చుకుని గెలుపొందాక మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి 10మంది కాంగ్రెస్ అభ్యర్థులు 3 స్వతంత్ర్య అభ్యర్థులు, 1 ఎఐఎఫ్‌బి అభ్యర్థితో పాటు 2 బిఆర్ఎస్ కౌన్సిలర్లను కాంగ్రెస్ శిబిరంలో గత మూడు రోజులుగా కంటికి రెప్పాలా కాపాడుకుంటున్నారు. దీనితో కాంగ్రెస్ పార్టీకి 16మంది సభ్యులు ఉన్నారని హుజురాబాద్ మున్సిపల్ పీఠంతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీని సైతం కాంగ్రెస్ పార్టే కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ నేతలు తేగేసి చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా బిఆర్ఎస్ పార్టీ శిబిరంలో 10మంది బిఆర్ఎస్ సభ్యులు, 4 బిజెపి సభ్యులు మొత్తం 14మంది ఉన్నట్లు పట్టణంలో ప్రజలు చెప్పుకుంటున్నారు. 16వ తేదిన చైర్మన్ ఎన్నిక సమావేశ మందిరంలో అక్కడకు వచ్చిన 30మంది ఎవరు.. ఎవరికి చేయి లేపుతారో..? మనమంత వేచి చూడవల్సిందే. ఇప్పటి వరకైతే జమ్మికుంటలో కారు దారి తప్పిపోయింది.



# వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా రాగినేడు గ్రామంలో వెలిసిన శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం నుండే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దేవాలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి హోమం, నవగ్రహ పూజా కార్యక్రమాలతో వేడుకలకు శ్రీకారం చుట్టారు. అనంతరం స్వామి వారికి రుద్రాభిషేకము, మృత్యుంజయ హోమము వంటి విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంభూ నాగలింగేశ్వర స్వామి సన్నిధానంలో ఏర్పాటు చేసిన అన్న పూజ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో దేవాలయ నిర్మాణ కర్త, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ సరస్వతి దంపతులతోపాటు కోలేటి శ్రీనివాస్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన వివిధ హోమాల్లో, అభిషేకాల్లో వారు భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గుమ్మడి విజయ్, సర్పంచ్ సోమాకుమార్, భూదాత పోతురాజుల లక్ష్మయ్య, పడాల తిరుపతి, కనకయ్య, అంజయ్యలతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులందరికీ ఆలయ ప్రాంగణంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోలేటి దామోదర్ మాట్లాడుతూ.. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేడు జరగబోయే ప్రధాన వేడుకలకు రాగినేడు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఆ ముక్కంటి ఆశీస్సులు పొంది ప్రతి ఒక్కరూ ధన్యులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.

# గాయత్రి కళాశాలలో ముగిసిన మహేంద్ర ప్రైడ్ శిక్షణ తరగతులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహేంద్ర ప్రైడ్ క్లాస్‌రూమ్ శిక్షణ తరగతులు శనివారంతో విజయవంతంగా ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ శిక్షణ శిబిరం చివరి రోజున సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ భవాని విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్ మరియు ఇంటర్వ్యూ ప్రిపరేషన్ వంటి అంశాలపై లోతైన అవగాహన కల్పించారు. నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలి, సబ్జెక్టుపై పట్టుతో పాటు మాట్లాడే విధానం ఎలా ఉండాలి మరియు గ్రూప్ డిస్కషన్స్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. గత మూడు రోజులుగా మహేంద్ర ప్రైడ్ క్లాస్‌రూమ్ ద్వారా లాంగ్వేజ్ స్కిల్స్, ఇంటర్వ్యూ మెళకువలు మరియు జాబ్ ఆపర్చునిటీస్ గురించి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని వారు తెలిపారు. తమ ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఇంతటి చక్కని అవకాశం కల్పించిన కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ట్రైనర్ భవానికి విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపి, వివిధ రకాల నైపుణ్యాలలో ప్రావీణ్యం కల్పించిన సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ భవానికి కళాశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతి కోసం మరిన్ని నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె. రవీందర్, టాస్క్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె. కుమార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ కృష్ణ అష్టంగా యోగ శిక్షణ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ అష్టంగా యోగ శిక్షణ శిబిరం ముగిసింది. గత 11 రోజులుగా ఉదయం, సాయంత్రం రెండు బ్యాచుల వారీగా యోగ అభ్యాసకులకు శ్రీ కృష్ణ అష్టాంగ యోగ గురువు ఆచార్య శ్రీ కోటి కళింగ రాజు శిక్షణ అందించారు. శనివారం ఉదయం రాత్రి ముగింపు సందర్భంగా గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. అంతకముందు జూలపల్లి, అబ్బాపూర్ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి ఆరోగ్య మహాభాగ్యమనే విషయాన్నీ ప్రజలకు వివరించారు. యోగ అభ్యాసకులు గురువును సన్మానించి దక్షిణ సమర్పించారు. ఈ సందర్భంగా గురుజీ శ్రీకోటి కళింగరాజు మాట్లాడుతూ యోగా సాధకులు తాము పొందిన యోగా శిక్షణను నిత్య జీవితంలో ఆచరించి భావి జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతీవ్యక్తి మానసిక ప్రశాంతతో గడిపేందుకు అష్టాంగ యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జ్ఞానంతో కూడిన ఆరోగ్య ప్రయోజనాలున్న అమృత ఆహారాన్ని తీసుకుని ఉత్తమ కర్మలను చేసి మోక్షం పొందాలని సూచించారు. గురువు ఆశీర్వాదం తీసుకొని ముగింపు సందర్భంగా 26 రకాల ప్రసాదాలు, నైవేద్యాలు స్వీకరించారు. ఫిబ్రవరి 22న నాలుగవ అభ్యసన శిబిరం మొదలవుతుందని, ప్రజలందరూ వినియోగించుకొని ఆరోగ్యంగా చింత లేకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా సాధన శిబిరం నిర్వాహకులు అమరగాని మమతప్రదీప్ కుమార్, ఎలిగేటి శ్రీనివాస్, కనపర్తి రాజేందర్, అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, శ్రీకర్, కచ్చు కొమురయ్య, పసునూటి శ్రీనివాస్, కొప్పుల మహేష్, పెద్దోళ్ల ఐలయ్య, దేవసాని శ్రీనివాస్, నగునూరి సురేష్, ముత్యాల వేణు, వొళ్ళజి శ్రీనివాస్ భారీ సంఖ్యలో యోగా సాధకులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వేశ్వర కళ్యాణం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలం లోని పెగడపల్లి గ్రామంలోనివిశ్వేశ్వరాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం ఆలయంలో అన్నపూర్ణ విశ్వేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి సర్పంచ్ అరెల్లి రమేష్ దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా అన్నపూర్ణ విశ్వేశ్వర కళ్యాణాన్ని నిర్వహించగా మూడు గంటల పాటు కళ్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షి ంచారు. ఉత్సవ మూర్తులను పలువురు ప్రజాప్రతినిధులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# నీటి కష్టాలకు చెక్..

### -బోరింగ్‌ల రిపేర్లు ప్రారంభం
### -ఉపాధి హామీ పనుల పరిశీలన
### చీమలపేట సర్పంచ్ లంక స్వామి

జూలపల్లి,ప్రభాతవార్త;



రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చీమలపేట గ్రామ పంచాయతీ పరిధిలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా సర్పంచ్ లంక స్వామి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.



శనివారం ఆయన తన బృందంతో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాల్లో పాడైపోయిన బోరింగ్ల మరమ్మత్తు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. తద్వారా ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కూడా సర్పంచ్ సందర్శించి, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వేసవి దృష్ట్యా కూలీలకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ తొంటి మధుకర్, వార్డు మెంబర్లు రానవేని సంపత్, తొంటి లావణ్యచంద్రశేఖర్ పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, సతీష్ ఇతర ముఖ్య నాయకులు కూడా ఈ పర్యవేక్షణలో పాల్గొని గ్రామ అభివృద్ధి పనులపై చర్చించారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా స్పందించిన సర్పంచ్ లంక స్వామిని, గ్రామ పాలక వర్గాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ప్రజల అవసరాల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు.

## శ్రీవాణి కళాశాలలో వార్షికోత్సవ సంబరాలు

(సుల్తానాబాద్) కాల్వ శ్రీరాంపూర్ - ప్రభాతవార్త:




శ్రీవాణి జూనియర్ కళాశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, సుష్మా మాట్లాడుతూ సమయం సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి మీ లక్ష్యాన్ని సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకుని రావాలన్నారు. విద్యార్థులు జోరుగా హుషారుగా నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ నానా హంగామా చేశారు. కళాశాల టాపర్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ , పీజీ ప్రిన్సిపల్ బండారి కమలాకర్ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్యాల 108 అంబులెన్స్ తరలిస్తే ఊరుకునేది లేదు

**జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు**

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 108 అంబులెన్స్ వాహనాన్ని తరలిస్తే ఊరుకునేది లేదని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు, అధికారులు ఇక్కడి వాహనాన్ని తరలించేందుకు నిర్ణయం తీసుకోవడం ఉపసంహరించుకోవాలని, మల్యాల ,పెగడపల్లి మండలాలతోపాటు హైవే లో కూడా ఇదే వాహనం నడుపుతున్నారని, అయినప్పటికీ కొన్ని సందర్భాల్లో సమయానికి చేరుకోకపోవడం ఇబ్బందులు ఉన్నా కూడా , మల్యాల అంబులెన్స్ మరొక ప్రాంతానికి తరలించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన అన్నారు, రెండు మండలాల పరిధిలో సుమారు 40 గ్రామాల అత్యవసర సేవలకు మల్యాల అంబులెన్స్ ఒక్కటే దిక్కని, దాన్ని కూడా తరలింపునకు నిర్ణయించడం అన్యాయమన్నారు, 108 కు కాల్ చేస్తే ప్రమాద సమయంలో క్షతగాత్రులకు సంఘటన స్థలానికి అంబులెన్స్ చేరుకోవాలని, ఇప్పటికే సకాలంలో చేరుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయని, ఇప్పుడు అంబులెన్స్ ను మరొక చోటికి తరలిస్తే రెండు మండలాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, మల్యాల మండల అంబులెన్స్ తరలిస్తే అడ్డుకుంటామని, అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని ఆయన కోరారు,

## సీఎం కప్ పోటీలలో పతకాలు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థి

మల్యాల,/ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద స్టేడియం లో




శనివారం జగిత్యాల జిల్లా స్థాయి సీఎం కప్ ఆటల పోటీలలో భాగంగా, చొప్పదండి నియోజకవర్గం నుండి మల్యాల మండలం నూక పల్లి మోడల్ స్కూల్ విద్యార్థి సుల్తాన్ వైష్ణవి షార్ట్ పోర్ట్ లో మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు, అండర్ 18 డిస్కస్ త్రో గర్ల్స్ విభాగంలో కూడా ద్వితీయ స్థానం లో సిల్వర్ మెడల్ సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, గుమ్మడి ఆదిత్య, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ తెలిపారు, అత్యంత ప్రతిభ తో పతకాలు సాధించిన విద్యార్థి వైష్ణవికి జిల్లా యువజన క్రీడలు అధికారి పతకాలు అందించి అభినందించారు,

## ఆల్ ఫోర్స్ లో అలరించిన విద్యార్థుల శివరాత్రి ఉత్సవాలు

మల్యాల/ ప్రభాతవార్త




మల్యాల క్రాస్ రోడ్ వద్ద గల ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ముందస్తు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు పార్వతి పరమేశ్వరుడు వేషధారణలో శివలింగానికి పూజలతో నిర్వహించిన నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి, అంతేకాకుండా శివలింగానికి బిల్వార్చన ,రుద్రాభిషేకం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ పాఠశాల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలోని వివిధ శివాలయాలలో ప్రత్యేక పూజలతో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకుంటారని ఈ సాంప్రదాయాన్ని విద్యార్థుల ద్వారా మరింత ఆధ్యాత్మికంగా పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని అన్నారు, పండుగ సందర్భంగా పవిత్ర జాగరణ, శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరపడం జరుగుతుందన్నారు, ఇటువంటి మహా భక్తి కార్యక్రమాలను విద్యార్థులు ఆకట్టుకునేలా కార్యక్రమం రూపొందించడం సంతోషకరమన్నారు, అందరికీ పాప విముక్తి, శాంతి , సర్వ సౌభాగ్యాలు కలగాలని ఆయన ఆకాంక్షి ంచారు,కార్యక్రమంలోప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## ఐఎఫ్‌టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:




ఐఎఫ్‌టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను మార్చి 1న కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించే సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మధార్, సహాయ కార్యదర్శి రాంసింగ్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఐఎఫ్‌టియు ఏర్పడి 50సంవత్సరాలు అవుతుందని దేశంలో సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలబడి హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దుచేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు భద్రతతో కూడిన చట్టాలు చేయాలని అనేక పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్మంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మూతి రాంబాబు, దుర్గాప్రసాద్, మౌలాన, హుస్సెన్, చిన్న మౌలాన, ఇమామ్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బయ్యారం సర్పంచ్

బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమకొండ వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ వెంకటేశ్వర్లు భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. సర్పంచ్ వెంట నాయిని శ్రీనివాస్‌రెడ్డి, నందగిరి భద్రయ్య, సుమన్, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి

**-పిలుపునిచ్చిన శివాజీ కమిటీ సభ్యులు**

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని శివాజీ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ నెల 19వ తేదీన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కాటారం మండలకేంద్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ..ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప వీరుడు, సంవర్ధమంతమైన పాలకుడు అని, ప్రజల సంక్షేమాన్ని కోరుకునేవారని తెలిపారు. శివాజీ ధైర్యం, తెలివితేటలు, నైపుణ్యం కలిగినవారని, మహిళల పట్ల గౌరవం చూపేవారని ఆయన పేర్కొన్నారు. కాటారం మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కాగా శనివారం ఉదయం కాటారం సర్పంచ్ పంతకాని సడవలిని ఈ ఉత్సవాలకు ఆహ్వానించారు. అలాగే ఆదర్శనగర్ కాలనీ, శ్రీపాద కాలనీ, గణేష్ నగర్ కాలనీ వాసులను కూడా పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవాలి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కమిటీ సభ్యులు కోట్టే శంకరయ్య, పవిత్రం శ్రీనివాస్, ఉన్నం అంజయ్య, చీమల రాజు, గోనె మహేష్, మారగోని సంతోష్, కొట్టే సతీష్, పసుల సందీప్, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## అక్రమ లింక్ కెనాల్ గార్ల మండలానికి మరణశాసనం

గార్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



మున్నేరు,పాలేరు లింక్ కెనాల్ ఏజెన్సీ ప్రాంతమైన గార్ల మండలానికి మరణ శాసనమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల అన్నారు. శనివారం మున్నేరు పోరు వంద నినాదాల జన హోరు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ధాలుగా సాగునీటి కలను సాకారం చేయాల్సిన పాలకులు జీవో నెంబర్ 98 ద్వారా మున్నేరు నీటిని పాలేరుకు తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే లింక్ కెనాల్‌ను రద్దు చేసి మున్నేరు రిజర్వాయర్‌ను నిర్మించి మున్నేరు పరివాహక ప్రాంతంలోని 60వేల ఏకరాలకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జల దోపిడి చేసే పాలకులు ప్రజా ద్రోహులని మండిపడ్డారు. పాలకుల రాజకీయ స్వార్థం కోసం మున్నేరు పరివాహక ప్రాంతాన్ని ఎడారి చేయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలసాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, జడ సత్యనారాయణ, కత్తి సత్యం, శ్రీనివాస్, వెంకన్న, రాధాకృష్ణ, సక్రు, వెంకటేశ్వర్లు, నర్సింహరావు, రమేష్, రాజుయాదవ్, జానీ, మాన్య, శ్రీనివాస్, కొండల్‌రావు, వెంకట్, చంద్రశేఖర్, రమేష్, ఉపేందర్, వినయ్, చంటి, హరి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో చందన హోమియో క్లినిక్ ప్రారంభం


బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలో మొదటిసారిగా బయ్యారం వీరన్న స్వగృహంలో చందన హోమియో క్లినిక్‌ని శనివారం వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సూరం సుధాకర్‌రెడ్డి, వేం యాకుబ్ రెడ్డి, లింగరాజు, రామగిరి బిక్షం, వెంకటరెడ్డి, వీరారెడ్డి, సంపత్‌యాదవ్, భూషయ్యలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హోమియోపతి అనేది గొప్ప వైద్య విధానం అని పేదవారు, కార్మికులు తక్కువ ఖర్చుతో విలువైన వైద్యాన్ని పొందవచ్చన్నారు. బయ్యారంలో మొదటిసారిగా హోమియె వైద్య సేవలు ప్రారంభించడం సంతోషకరం అన్నారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా శాస్త్రీయమైన వైద్య విధానం హోమియెపతి అన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని అందరు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ చందా వినయ్, సంపత్‌యాదవ్, వీరన్న, చంటి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సిపిఎం సానుభూతి పరుడు మృతి

గార్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



మండలంలోని పోచారం గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నెపల్లి సుబ్బారావు సోదరుడు, సీనియర్ నాయకులు, సానుభూతి పరుడు మన్నెపల్లి పూర్ణచంద్రారావు(70)గుండెపోటుతో శనివారం ఖమ్మంలోని ఆయన నివాసంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మన్నెపల్లి సుబ్బారావు, బివివికె మేనేజర్ శ్రీనివాసరావు, వీరభద్రం, వీరబాబు, నాగేశ్వరరావు, నాయకులు ఈశ్వర్‌లింగం, గోవింద్, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్థులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# అక్రమ నిర్మాణాలు తొలగించి ప్రభుత్వ భూములు కాపాడండి

-హై కోర్టు ఆదేశాలతో
ఆగిన ఇంటి నిర్మాణం, మళ్ళీ షురువు
-వెంటనే పనులు ఆపి గ్రామపంచాయితీకి
అప్పగించాలని అఖిలపక్ష నాయకుల డిమాండ్

రుద్రంగి ప్రభాత వార్త:





ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా చేసి అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని, వాటిని వెంటనే తొలగించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేసారు. దీనిపై శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామపంచాయితీకి చెందిన 428/2/3/4 సర్వే నంబరు గల భూమి 1999 సంవత్సరంలో ఎంఆర్వో, పంచాయితీ పాలకవర్గం ప్రభుత్వ భూమి అని ప్రజల సమక్షంలో నిర్ధారించి అట్టి భూమిని గ్రామపంచాయితీకి అప్పగించడం జరిగిందన్నారు. అధికారుల ఆదేశాలు భేఖతారు చేసి ఆ సర్వే నంబర్లలో కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ఇండ్ల నిర్మాణం చెపట్టారని, దీనిపై ఆధారాలతో హై కోర్టుకు వెళ్ళగా ఇది ప్రభుత్వ భూమి అని హైకోర్టు నిర్ధారించి పనులు ఆపాలని ఆదేశాలు ఇచ్చారని, ఆ సమయంలో పనులు ఆపినట్టే ఆపి మళ్ళీ ఇపుడు పునఃనిర్మాణం చేపట్టారని, ఎవరి అండదండలతో మొదలు పెట్టారని మండిపడ్డారు. మండలం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వ స్థలాలు లేక ఇప్పటికి ఒక్క ప్రభుత్వ కార్యాయం కూడ నిర్మించలేదంటే మరో పక్క ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా చేస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామానికి రెండు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న అసైన్డ్ భూముల్లో పేదవారు కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటుండగా ప్రస్తుతం అట్టి భూములు ప్రభుత్వ అవసరాల కోసం వెనక్కు తీసుకుంటుందని, అటువంటపుడు గ్రామ నడిబొడ్డున బస్ స్టాండ్ ఆవరణలో అక్రమ నిర్మాణాలు అధికారులకు కనబడుత లేవా అని ప్రశ్నించారు. మాకు ఎవరిపై కోపం లేదని గ్రామ అభివృద్ధి కోసమే ప్రయత్నం చేస్తున్నమని అని అన్నారు. దీనిపై స్థానిక ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ స్పందించి ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా చూడాలని, కబ్జాకు గురైన భూములు తిరిగి గ్రామపంచాయితీకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అఖిల పక్షనాయకులు పాల్గొన్నారు.




## చేతిరాతలో రాష్ట్ర స్థాయిలో చందుర్తి నవత పాఠశాల

చందుర్తి ప్రభాతవార్త:



అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉసిడ చేతిరాతలో చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎంపికైంది, గతంలో కూడా ఈ పాఠశాల ఎంపిక కాగా ఈసారి కూడా ఉత్తమ పాఠశాల అవార్డు సొంతం చేసుకుంది,గత డిసెంబర్ నెలలో అక్షర ఫౌండేషన్ అధినేత మీరజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేతిరాత పరీక్షలో దాదాపు 30 వేల మంది విద్యార్థులు పాల్గొనగా చందుర్తి నవత పాఠశాల నుండి 140 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు, ఇందులో నాలుగు సౌత్ ఇండియా సూపర్ స్టార్, 19 స్టేట్ అవార్డ్స్, 46 స్పార్క్ అవార్డ్స్, 65 సర్టిఫికెట్ అవార్డ్స్ పొందాయి,ఈ అవార్డుల ప్రధానోత్సవం హైదరాబాదులోని గాంధీభవన్ ప్రకాశం హాల్లో నిర్వహించగా ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ పత్తి పాక నాగ రాజు అవార్డు అందుకున్నారు, గత ఏడాది తో పాటు ఈ ఏడాది వరుసగా రెండుసార్లు రాష్ట్ర ఉత్తమ పాఠశాల అవార్డు పట్ల ప్రొఫెసర్ కోదండరాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజును అభినందించారు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం అభినంద నీయమన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన ఎన్గల్ శివాలయం

చందుర్తి ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివాలయం ముస్తాబైంది, శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు, మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు, గ్రామంలో పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు, గ్రామంలో 50 మంది భక్తులు శివమాలను ధరించి ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, మహాశివరాత్రి సందర్భంగా గ్రామంలో ఇంటింటా జాగారాలు ఉంటూ స్వామివారికి పూజలు నిర్వహించడం జరుగుతుంది, సోమవారం ఆలయంలో శివ కళ్యాణం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆర్మీ అధికారి రాజుకు విశ్వ సాహితీ పురస్కారం

చందుర్తి ప్రభాతవార్త:



జాతీయ సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ విశ్వ సాహితీ కళావేదిక ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కవితల పోటీల్లో ఆర్మీ అధికారి, ప్రముఖ జాతీయ కవి, రచయిత, అనువాదకుడు డాక్టర్ పెరుక రాజు తన అక్షరాలతో గతి తప్పిన మానవత్వాన్ని ప్రతిబింబించారు.సమాజంలో పెరుగుతున్న స్వార్థం, కుళ్ళు,కుతంత్రాలు, మోసాలు అహంకారం వంటి వికృత స్వభావాలను వెలికితీసి,"నేనే గొప్ప, నాదే ప్రతిభ" అని విర్రవీగే మనిషి అసలు రూపాన్ని లోకానికి చూపించారు. అటువంటి అనాగరికతను తొలగించి, సమాజానికి ఉపయోగపడే దిశగా అమూల్యమైన కవిత్వాన్ని ధాటిగా అందించారు.దాదాపు 400 మంది కవులు పాల్గొన్న ఈ పోటీలో అర్థతలు మెండుగా కలిగిన కవితలను జాగ్రత్తగా ఎంపిక చేశారు. అందులో టాప్ 20 కవితలను విజేతలుగా ప్రకటించారు. డా. పెరుక రాజు మొదటి వరుసలో నిలిచినందుకు విశ్వ సాహితీ పురస్కారం అందుకున్నారు,ఈ సందర్భంగా సాహితీ అభిమానులు, పుట్టినూరు మిత్రులు, మై గిఫ్ట్ సభ్యులు, ప్రతినిధులు, ఆర్మీ మిత్రులు రాజు ను అభినందించారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి పరిధిలోని కొచ్చగుట్ట తండాకు వెళ్ళే రోడ్డు గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గిరిజన వాసులు స్థానిక సర్పంచ్ సర్పంచ్ గండి నారాయణకు వివరించగా స్పందించిన సర్పంచ్ సేవలాల్ జయంతి సందర్భముగా గుంతలు పడిన రోడ్డుపై ట్రాక్టర్ల సహాయంతో మట్టి పోసి సదును చేయించి తన ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భముగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల శ్రేయస్సే ముఖ్యమని, నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, నాయకులు గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం మరియు తండా వాసులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమేశ్వర స్వామికి టీటీడీ పట్టు వస్త్రాల సమర్పణ

వేములవాడ, ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరపున పట్టు వస్త్రాలను ఘనంగా సమర్పించారు. టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పట్టు వస్త్రాలతో ఆలయానికి చేరుకోగా, స్థానిక అధికారులు వారికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, టీటీడీ తరపున పట్టు వస్త్రాలను భక్తిశ్రద్ధలతో అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా మీడియా సెంటర్ వద్ద డిప్యూటీ ఈవో లోకనాథం మాట్లాడుతూ.. గత 28 సంవత్సరాలుగా టీటీడీ తరపున వేములవాడ దేవస్థానానికి పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదాయం కొనసాగుతోందని, ఈ పవిత్రమైన రోజున స్వామివారిని దర్శించుకోవడం తమకు లభించిన గొప్ప అదృష్టమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు ప్రజావాణి రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో సోమవారం అనగా ఈ నెల 16న రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కోడ్ ముగిసే వరకు ప్రజల నుంచి వినతుల స్వీకరణ ఉండదని, ఆ తర్వాతే యథావిధిగా కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మార్పును జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

# మున్సిపల్ ఫలితాలే ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం

**-కోల్ బెల్ట్ వ్యాప్తంగా గెలవడం కార్మికుల విశ్వాసానికి నిదర్శనం**

**-ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్**

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి కోల్ బెల్ట్ వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పని తీరుపై ప్రజలకు ఉన్న స్పష్టమైన మద్దతు అని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. శనివారం,సెంటినరీ కాలనీ ఆర్.జి3 లోని ఐఎన్టియుసి కార్యాలయంలో ఆర్ జి3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కోల్ బెల్ట్ పరిధిలోని 10 మున్సిపాలిటీలలో 9 స్థానాలను మరియు అన్ని కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం సింగరేణి కార్మికుల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు.రాబోయే 16వ తేదీన జరగనున్న మేయర్ ఎన్నికల్లో కూడా అన్ని మేయర్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయానికి జాతీయ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యేల సమన్వయ నాయకత్వమే కారణమని అన్నారు.2023 నుండి జరిగిన బైఎలక్షన్లు, లోక్‌సభ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు సహా ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, గత 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో 15 శాతం ఓట్లు కూడా రాలేదని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కొన్ని కార్పొరేషన్లలో కొంత మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ ఒక్క మున్సిపాలిటీ కూడా గెలవలేకపోయిందని విమర్శించారు. ఐఎన్టీయూసీజాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి సూచనల మేరకు తెలంగాణలోని 60 లక్షల ఐఎన్టీయూసీ కార్యకర్తలు




కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు అందించారని, ముఖ్యంగా సింగరేణి ప్రాంతంలో ఐఎన్టియుసి కార్మిక నాయకులు అభ్యర్థుల విజయానికి కీలకంగా పనిచేశారని పేర్కొన్నారు.సింగరేణిని సర్వనాశనం చేసిన బిఆర్ఎస్ నాయకులు సింగరేణి కార్మికులకు తమ పాలనలో ఏమి చేసారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. మంథని మున్సిపాలిటీలో శ్రీను బాబు, రామగుండం కార్పొరేషన్‌లో రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, మంచిర్యాల మున్సిపాలిటీలో ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో గడ్డం వినోద్ సమన్వయం విజయానికి కీలకమని అభినందించారు.అలాగే ఈ ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా జరిగినట్లు పేర్కొంటూ, భవిష్యత్‌లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలు కూడా ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తే రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జీఎం కార్యాలయంలో జీఎం మధుసూదన్ ను కలిసి స్థానిక సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు దాస్, సదానందం, కొత్త సత్యనారాయణ రెడ్డి, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరేపల్లి శ్రీనివాస్, నాయకులు వెంకటస్వామి, సందెల కుమార్,జుబైర్, ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి, సందీప్, మొగిలి, పందు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌గా ఓడ్నాల, వైస్ చైర్మన్‌గా ముస్కు?

**రేపు అధికారికంగా వెల్లడి**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ 11 వ వార్డు కౌన్సిలర్ ఓడ్నాల శ్రీనివాస్ అదే విధంగా వైస్ చైర్మన్ గా యువ న్యాయవాది 5 వ వార్డు కౌన్సిలర్ ముస్కుల సహేందర్ రెడ్డి పేర్లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు తెలిసింది. మంథని మున్సిపాలిటీలో 13 వార్డులకు గాను 11వార్డు ల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం కైవసం చేసు కోవటంతో ఇక చైర్మన్ ఎన్నిక లాంఛనమే. మంథని మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కు కేటాయించారు. కాగా ఓడ్నాల శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబు కు అత్యంత సన్నిహితునిగా ఉండటమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కష్టకాలం లో ఉన్న సమయంలో పార్టీకి అండగా ఉండి పార్టీ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రస్తుతం మండల కాంగ్రెస్ ప్రచార కన్వీనర్ గా కొనసాగుతున్నాడు. ఓడ్నాల శ్రీనివాస్ గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఎంతో ఉపయోగ పడుతోందని పార్టీ అధిష్టానం భావిస్తుంది. కాగా పార్టీ అధిష్టానం ఓడ్నాల శ్రీనివాస్ పేరుని మాత్రమే పరిశీలనకు తీసుకున్నట్లు సమాచారం. దీనితో మున్సిపల్ చైర్మన్ గా శ్రీనివాస్ పేరు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. అదేవిధంగా వైస్ చైర్మన్ గా యువ న్యాయవాది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి రైతు కుటుంబం నుండి వచ్చిన ముస్కుల సహేందర్ రెడ్డి పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్టు తెలిసింది. మంథని మున్సిపల్ లో రెడ్డి సామాజిక వర్గం ఎక్కువ గా ఉండటంతో ఈ సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని అధిష్టానం భావిస్తుంది. డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తి చైర్మన్ గా ఉంటే న్యాయవాదిగా ఉన్న వ్యక్తి వైస్ చైర్మన్ గా మంథని మున్సిపాలిటీలో ఉంటే మంత్రి శ్రీధర్ బాబు ఆలోచనలకు అనుగుణంగా మంథని పట్టణం మరింత వేగవంతంగా అభివృద్ధి అయ్యే అవకాశాలు ఉన్నాయని అధిష్టానం భావిస్తుంది. ఇదిలా ఉండగా రేపు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కానున్న నేపథ్యంలో అధిష్టానం ప్రకటించే పేర్ల పైనే అందరు దృష్టి సారించారు.

# సింహం గుర్తుపై సిగాలెత్తిన క్రాంతి

**-భారీ మెజార్టీతో ప్రజల గుండెల్లో నిలిచిన వైనం**

మంథని ప్రభాతవార్త:

ప్రజల సమస్యలే ఏ జెండా గా పెట్టుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ వారికి వెన్ను దన్నుగా ఉండాలనే తపనతో నిత్యం పోరాటం చేస్తున్న బోయినీపేట కు చెందిన పోతరవేన క్రాంతి కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో 6వ వార్డు నుండి భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓటమి పాలైన క్రాంతి కుమార్ ఎక్కడ వెనకడుగు వేయకుండా బోయినీ పేట ప్రజలనే దైవంగా భావించి వారి కష్ట సుఖాలలో నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆదుకుంటూ వారికి చేయూతగా నిలిచారు. గత కౌన్సిలర్ ఎన్నికల్లో వార్డు ప్రజలు క్రాంతి కుమార్ ఓడించినను ప్రజల పైన ఎలాంటి కోపతాపాలు లేకుండా ఓడిచిన ప్రజలే తనును గెలిపిస్తారనే నమ్మకంతో వారి కోసమే పని చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపిస్తున్న క్రాంతి కుమార్ కు మేమంతా అండగా ఉంటామని మద్దతు తెలిపి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయాన్ని క్రాంతి కుమార్ కు కట్టబెట్టారు. రాజకీయ నాయకులుగా ప్రజల హృదయాలను గెలుచు కోవాలంటే క్రాంతి కుమార్ ఎంచుకున్న మార్గాన్ని అందరూ అభినందిస్తున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింహం పై పోటీ చేసిన క్రాంతి కుమార్ మంథని మున్సిపల్ లోని 13 వార్డుల్లో అందరికన్నా 474 ఓట్లు భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల పట్టణ ప్రజలు ఆయనను అభినం దిస్తున్నారు.



ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ తాను రాజకీయంగా పలు పార్టీలో ఉన్నాను తాను తన వార్డు ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తానని అందుకోసం అన్ని పార్టీలను వదిలేసి స్వతంత్ర అభ్యర్థిగా తన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగానని తెలిపారు. ప్రజలు చాలా తెలివైన వారిని ఎవరిని ఎక్కడ ఎప్పుడు పైకి తీసుకురావాలి కిందికి తొక్కేయాలి వారికి బాగా తెలుసు అని అందుకోసమే తన వార్డు ప్రజలు తనకు దైవంతో సమానం అని వారి కోసం నిత్యం పనిచేస్తున్నానని ఆయన అన్నారు. తనకు అత్యంత భారీ మెజారిటీ అందించిన బోయిని పేట ప్రజలకు నిత్యం ఒక సేవకునిగా వారి ఇంటి పెద్ద కొడుకు గా పనిచేస్తానని ఆయన అన్నారు.

# మంథని వార్త



# సిఎం కప్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌కు ఎంపికైన క్రీడాకారులు

రామగిరి ప్రభాతవార్త:



మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సిఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను అధికారులు వెల్లడించారు. జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికలకు నిర్వహించిన పోటీల్లో జిల్లాకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అండర్ 15 బాలికల విభాగంలో కె ఆరాధ్య, ఎం లఖిల్, ఎన్ వనిత, వంశిక దేవద, వై సమన్విత ఉన్నారు. అండర్ 19 విభాగంలో ఎం పవిత్ర, ఎం మైథిలి, టి జోషిక, టి సంజన, ఎన్ శృతిలు జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. బాలుర అండర్ 15 విభాగంలో వి గౌతమ్ సాయి, ఎస్ జస్విత్, బి సాయిచరణ్, ఆర్ శ్రావణ్ కుమార్, టి వరుణసాయిలు జిల్లా జట్టుకు ఎంపికైనారు. అండర్ 19 బాలుర విభాగంలో కె నందన్, కె వరుణ్ ప్రసాద్, పి చిరంజీవచారి, పి భరత్ చంద్ర లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం ఉదయ్ కుమార్, అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లా ఖ్యాతిని రాష్ట్రానికి ఇనుమడింప చేయాలన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, ఎ విజయ్ కుమార్, వల్లంభట్ల శ్రీనివాస్, సమ్మయ్య, పెటా అధ్యక్షులు వేల్పుల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాబాట

రామగిరి ప్రభాతవార్త:



గ్రామాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ట్రాన్స్కో ఏ ఈ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో విరిగిన విద్యుత్ స్తంభాలు, లూప్ లైన్లు, అవసరం ఉన్నచోట కొత్త విద్యుత్ స్తంభాలు వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజల సద్విని చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు విద్యుత్ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, వార్డ్ మెంబర్ కుమ్మరీ స్వామి, భోగేరాజు, రామగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్రంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విజేతలు

గీసుగొండ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో గీసుగొండ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ భౌతిక శాస్త్రంలో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు. "బరిగల శ్రీకర్ జడ్పీహెచ్ఎస్ గీసుగొండ 24 మార్కులు పొంది ప్రదముడిగా నిలిచాడు. ద్వితీయ బహుమతి కె. నిత్యసవి జెడ్ పి హెచ్ ఎస్ గంగాదేవి పల్లి 22 మార్కులు .ఎం .సాగరిక గంగాదేవి పల్లి 20 మార్కులు పొంది తృతీయ బహుమతి పొందింది.గెలుపొందిన విద్యార్థులు చదువుతున్న పాఠశాలల విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల్లో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ధర్మపురి,ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల్లో ధర్మపురికి చెందిన ప్రభుత్వ బాలి కల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇట్టి క్రీడల్లో భాగంగా 1000 మీటర్ల పరుగు పందెంలో రేండ్ల అక్షిత మొదటి స్థానంలో విజయం సాధించగా, జావలిన్ త్రో లో ముసుకు విశాల్ మొదటి స్థానం సాధించాడు. అలాగే లాంగ్ జంప్ లో గుడ్ల హేమంత్ ద్వితీయ స్థానంలో నిలువగా, షార్ట్ పుట్ విభాగంలో పాశ్వాన్ అక్షర రెండవ స్థానం, జావలిన్ త్రో అండర్ 18 విభాగంలో పోచంపల్లి కావ్య లు మొదటి స్థానంలో నిలిచారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన సదరు విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం

### -తల్లి, బిడ్డ క్షేమం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు అధికమవడంతో 108 అంబులెన్స్ సిబ్బంది అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం నిర్వహించారు. తల్లి, మగ బిడ్డ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. పెగడపల్లి మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన బాలసాని సునీతకు పురిటి నొప్పు లు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గర్భిణిని జగి త్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు తీవ్రంగా కావడంతో 108 సిబ్బంది పైలట్ జానగిరి అశోక్, ఈఎంటి చిగురు మహేష్ చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించారు. అనంతరం తల్లి, బిడ్డను జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

## ప్రమాదవశాత్తూ గీత కార్మికుని మృతి...

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన గట్టు ఐలయ్య (50) అనే గీత కార్మికుడు శనివారం వృత్తిలో భాగంగా తాటివనములో తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ జారీ కింద పడి పోయి మృతి చెందాడు. మృతుని భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు కలరు. కాగా పెద్ద కుమారుడైన శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రమాద స్థలాన్ని పరిశీలించి, శవాన్ని పంచనామ తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు వెంట చెట్ల కొమ్మల తొలగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని నల్లగుట్ట నుండి రాపల్లి, మల్లన్నపేటకు వెళ్లే జూనియర్ కళాశాల వరకు రహదారికి ఇరువైపులా చెట్ల కొమ్మలు విస్తరించి ప్రమాదకరంగా మారడంతో స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి చర్యలు చేపట్టారు. నల్లగుట్ట వద్ద నుండి కళాశాల వరకు విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల ను జేసీబి యంత్రం సహాయంతో శనివారం చెట్ల కొమ్మలను తొలగించారు. అలాగే రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని బ్లేడ్ బండి సహాయంతో తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం లత గంగాధర్, ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి, స్థానికులు నల్ల రాంరెడ్డి ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్లకు ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన అమర జవాన్లకు మండలంలోని లొత్తునూర్ గ్రామ యువత ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ సభ్యులు కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి అమర జవాన్ల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి మౌనం పాటించారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ల సేవలను స్మరించుకుంటూ వారి త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సుమన్, పొన్నం స్వామిగౌడ్, గోనె ఆశయ్య, గుంటుకుల జగదీష్, శంకరయ్యతో పాటు గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు పై అవగాహన కార్యక్రమం

వరంగల్ సిటి ఫిబ్రవరి14 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట పరిధిలోని అంగన్వాడి సెంటర్లు జక్కలొద్ది, పెరిక వాడ లలో వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమ ను పర్యవేక్షి ంచి అవగాహన కల్పించారు. ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతము, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి16 సంవత్సరాల వయసు వచ్చు వరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చూడాలని కోరారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో సాధారణంగా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, రక్త విరోచనాలు, వామిటింగ్స్ జ్వరము, నిమోనియా వ్యాప్తి చెందుతాయి. వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలని కోరారు. స్త్రీలకు ప్రతి మంగళవారం రంగసాయిపేట లో ఉచితంగా పరీక్షలు, చికిత్సలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జయమని, విజయ అంగన్వాడి కార్యకర్త స్వరూప, ఆశ కార్యకర్తలు జయ, లక్ష్మి అంగన్వాడి ఆయా రమాదేవి పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## సాంబశివ సన్నిధిలో వైభవంగా కుంకుమ పూజలు

### - గీతా హవన యజ్ఞం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలో పచ్చని పొలాల నడుమ వెలసిన అతి ప్రాచీన సంతానయుక్త స్వయంభూ శ్రీ సాంబ శివ నాగేశ్వరాలయంలో మహాశివరాత్రి జాతర మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతున్నాయి. 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం గీతా పారాయణం, గీతా హవన యజ్ఞం, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా ధర్మ ప్రచార కేంద్రం (రొటీగూడ)కు చెందిన శ్రీహరి మౌనస్వామీజీ, శ్రీ పాద లక్ష్మీనరసింహ శాస్త్రి, గోదావరిఖని గీతా సత్సంగ్ బృందం సభ్యులు పాల్గొని భక్తుల మధ్య గీతా పారాయణం నిర్వహించారు. విశ్వశాంతి, లోకక్షేమం, కాలసర్పయోగ శాంతి కోసం గీతా హవన యజ్ఞాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు అర్పించి భక్తి భావంతో సేవలు సమర్పించారు. కార్యక్రమం అనంతరం హమాలీ సంఘం సహకారంతో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి రూ.10 వేల ఆర్థిక సహాయం

గొల్లపెల్లి, ప్రభాతవార్త :



గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన చెవుల మద్ది హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై జగిత్యాలలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి బాధితుడు హరీష్‌ను శనివారం పరామర్శించారు. అనంతరం చికిత్స నిమిత్తం రూ. పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో మాట్లాడి బాధితుడిని హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. హరీష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెవులమద్ది గంగాధర్ పాల్గొన్నారు.

## మానుకోట మున్సిపాలిటి పీఠం అధికార పార్టీదే..?

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చైర్మన్ పీఠంపై అధికార పార్టీ కన్నేసిందా అంటే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తుంది. మహబూబాబాద్ మున్సిపాలిటిలో 36వార్డులకు గాను కాంగ్రెస్‌కు-13 రాగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిపియం పార్టీ ముగ్గురు అభ్యర్థులను గెల్చుకోవడంతో కాంగ్రెస్ బలం 16కు చేరుకుంది. ఈ క్రమంలో స్వతంత్ర్య అభ్యర్థులు ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇస్తున్నట్లు సమాచారం రావడంతో కాంగ్రెస్ బలం 19మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీకి మహబూబాబాద్ మున్సిపాలిటి పీఠం దక్కనున్నట్లు సమాచారం. మానుకోట మున్సిపాలిటి పీఠం ఎస్టీ జనరల్‌గా రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బాలచౌహాన్ ఓటమి పాలవడంతో చైర్మన్ పీఠంపై ఎస్టీ వర్గంలోని అందరి కన్ను పడింది. కాంగ్రెస్ పార్టీ రాజకీయ చతురతను ప్రదర్శించి గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులను తమకు అనుకూలంగా మల్చుకోవడంతో చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీని వరించనుందని సమాచారం. దీంతో చైర్మన్ పీఠం ఏ అభ్యర్థిని వరిస్తుందో తెలియాలంటే ప్రమాణస్వీకారం తేదీ ఈ నెల 16 వరకు వేచి చూడాల్సిందే.

### -స్వతంత్ర్య అభ్యర్థులకు పెరిగిన డిమాండ్:

ఇటీవల వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో స్వతంత్ర్యంగా గెలుపొందిన ఐదుగురు అభ్యర్థులకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. మున్సిపాలిటిలో స్వతంత్ర్య అభ్యర్థులుగా గెలిచిన ముగ్గురు అభ్యర్థులు 28వ వార్డు అభ్యర్థి బోళ్ల రాజు, 30వ వార్డు లావణ్యాచరణ్, 13వ వార్డు అభ్యర్థి కాటా భాస్కర్‌లకు అనుకూలంగా పార్టీ తగిన హామిలు ఇచ్చి వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నట్లు సమాచారం.

# రాజుల నాటి గుడి రాజన్న గుడి

- నేటి నుండి మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- ప్రకృతి నడుమ పరమేశ్వరుడు
- కోరిన కోర్కెలు తీర్చే పరమేశ్వరుని స్థానం
- మారుమూల పల్లె లోవందల ఏండ్ల చరిత్ర..
- టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు అనువైన స్థలం..
- దేవదాయ శాఖ దృష్టిదాలిస్తే అభివృద్ధి చెందే పర్యాటక పుణ్యక్షేత్రం తుంగూరు

బీర్‌పూర్ ప్రభాత వార్త.










జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో అతి పురాతనమైన శివ మందిరం రాజులనాటి గుడి రాజన్న గుడి శివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. వందల ఏండ్ల చరిత్ర కలిగిన గుడిగా పేరుగాంచిన తుంగూరు దేవస్థానం. కనుమరుగవుతున్న పురాతన దేవాలయాలను కాపాడుకునే లక్ష్యంతో గ్రామ ప్రజల ఐక్యతతో మరుగున పడ్డ పురాతన దేవాలయం వెలుగులోకి తీసి దినదినాభివృద్ధిగా మార్పు చెందుతుంది. దాదాపుగా కొన్ని వందల సంవత్సరాల పురాతనమైన గుడిగా శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రసిద్ధిచెందినదని దాన్ని చరిత్ర తెలిసిన గ్రామ ప్రజలు తెలుపుతున్నారు పూర్తి చరిత్ర ఎవరికి తెలియదని దాదాపుగా కొన్ని వందల ఏండ్ల ముందు నుండీ గుడి ఉందని తెలిపారు. చాలా కాలంగా పూజలకు నోచుకోకుండా ఉన్నటువంటి గుడిని దాదాపుగా 30 సంవత్సరాల ముందు గ్రామస్తులు అంత ఐక్యంగా రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ను వెలుగులోకి తీసుకొచ్చి పూజాధి కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలుపుతున్నారు.

## ❖కోరిన కోర్కెలు తీర్చే రాజరాజేశ్వరుడు

## తుంగూరు గుట్ట రాజేషుడు..

శివరాత్రి ఉత్సవాలకు తుంగూరు గ్రామం నుండే కాకుండా చుట్టుప్రక్కల మండలాల నుండి చుట్టుప్రక్కల జిల్లాల నుండి కూడా భక్తులు తండోపతండాలుగా శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శనం చేసుకోవడానికి విచ్చేస్తారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి అని తుంగూరు గుట్ట రాజేషునికి పేరు.సంతాన భాగ్యం లేని వారికి శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామికి ఐదు వారాలు నిత్య పూజలు నిర్వహిస్తే సంతాన భాగ్యం కలిగినట్టు భక్తులు తెలుపుతున్నారు. ఎలాంటి కోరికలు కోరుకున్న స్వామిని భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి కోరికలు నెరవేరుతున్నాయని భక్తుల చాలామందికి గతంలో సంతానం లేని వారికి సంతానం కలిగినట్టు గట్టి నమ్మకంతో భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు.తుంగూరు గ్రామంలో గుట్టపై నిలువైన రాజరాజేశుడు చాలా శక్తివంతుడని ప్రతితి. పురాతన దేవాలయం భక్తుల కోరికలు నిర్చే కొంగుబంగారంగా తుంగురు రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి గొప్ప పేరు ఉంది. గతంలో మాటలు రాని వారి కూడా 11 వారాలు పూజలు చేయడం ద్వారా మాటలు వచ్చినట్టు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు స్వామి వారికి నిత్య పూజలు నిర్వహించడం ద్వారా ఆరోగ్యంగా మారిపోయి నట్టు, భక్తులు తెలుపుతున్నారు. నిత్యం స్వామి వారి ఆలయంలో శని సోమవారాలలో భక్తులు పూజలు నిర్వహిస్తూ ఉంటారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి జిల్లాల నుండి తండోపతండాలుగా స్వామివారిని దర్శించుకో వడానికి భక్తులు వస్తుంటారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈరోజు నుండి జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈరోజు శివపార్వతుల కళ్యాణం సాయంత్రం సమయంలో నిర్వహిం చడం జరుగుతుంది. సోమవారం రోజున హోమము స్వామి వారి ఊరేగింపు కార్యక్రమము. మంగళ వారం రోజున రథోత్సవం కార్యక్రమం నిర్వహిం చడం ద్వారా జాతర కార్యక్రమం ముగు స్తుంది. తుంగూరు గ్రామ పొలిమేరల్లో కొలువై ఉండి భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఏటా ఆచారంగా వస్తున్న ఈ జాతర వేడుకలు ఈసారి మరింత వైభవంగా నిర్వహిం చాలనే సంకల్పంతో గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ కిషన్, వైస్ చైర్మన్ సంతోష్ రావు మరియు ఆలయ కమిటీ వారు వారు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ వేడుకలకు భక్తజనం అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ప్రాచీన కాలం నుండి ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతున్న ఈ ఆలయంలో జాతర రోజున నిర్వహించే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పల్లకి సేవలు భక్తులకు కనువిందు చేయనున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో నీడ సౌకర్యం, మంచినీటి వసతి మరియు బారులు తీరేందుకు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. జాతరకు వచ్చే భక్తులకు జగిత్యాల నుండి ధర్మపురి నుండి ఆదిలాబాద్ నుండి బస్సు సౌకర్యాలు ఉన్నట్టు తెలిపారు.ఈ జాతర కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా గ్రామస్తులందరి ఐక్యతకు, భక్తి ప్రపత్తులకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ పుణ్య కార్యంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రకృతి నడుమ కనువిందు చేస్తున్న దేవాలయాలు, ఎదురుగుట్ట పైన ప్రసిద్ధి చెందిన సూర్యనారాయణ స్వామి దేవస్థానం. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గుట్టకు ఎదురుగా శ్రీ సూర్యనారాయణ స్వామి నిలువై ఉన్నాడు. చాలా పురాతన చరిత్ర కలిగిన రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కు దేవాదాయ శాఖ అధికారుల అండదండలు తోడైతే చాలా అభివృద్ధి చెందే అవకాశం ఉంది అని తుంగూరు గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ప్రకృతి నడుమ గుట్టపైన నిలువైన దేవస్థానాలు రమణీయ నడుమ చాలా ఆహ్లాదకర వాతావరణంలో భక్తులకు కనువిందు చేసే శివాలయం సూర్యనారాయణ స్వామి దేవస్థానాలు ఒకే చోట ఉండటం చాలా అరుదు. వందల ఏండ్ల పురాతన చరిత్ర కలిగిన శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి దేవదాయ శాఖ అధికారులు గుర్తించి భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తే ప్రకృతి ప్రేమికులకు టూరిజం స్పాట్ కు చాలా అనుకూలంగా ఉంటుందని ప్రభుత్వానికి మంచి ఆదాయ వనారులుగా ఉపయోగపడే అవకాశం ఉందని దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేసినట్టుగా ఉంటుందని దేవస్థానానికి విచ్చేస్తున్నటువంటి భక్తులు తెలుపుతున్నారు.

### శరవేగంగా రాజన్న ఆలయ

# విస్తరణ పనులు చేపట్టాలి

- సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాస్ రాజ్
- భీమేశ్వర ఆలయంలో పూజలు
- ఆర్టీసీ ఉచిత రవాణా బస్సు ప్రారంభం
- విస్తరణ పనులను కలెక్టర్‌తో కలిసి పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త:





శరవేగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు చేపట్టాలని సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేములవాడకు రాగా, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాస్ రాజ్‌కు స్వస్తితో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వచనం అందించారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన ఫొటోలు పరిశీలించారు. పనులపై పలు సూచనలు చేశారు. తదనంతరం వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా భక్తులను ఉచితంగా తరలించే ఆర్టీసీ బస్సులను సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాస్ రాజ్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి ప్రారంభించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి ఆర్అండ్‌బి, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, కాంట్రాక్టర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, బద్ధి పోచమ్మ ఆలయ విస్తరణ, గుడి చెరువు బండ్ పార్క్ పనులపై సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస్ రాజ్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసి వివరించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి సిఈ రాజేశ్వర్, ఎస్ఈ రాములు, ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

# నేడు మహాశివరాత్రి

## -ముస్తాబైన శివాలయాలు

మంథని ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని పలు శివాలయాలు విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబయ్యాయి. శివరాత్రి పర్వదినాన పట్టణంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీ సీలేశ్వర , సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శివ కళ్యాణాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా గోదావరి తీరంలో వేలాది మంది భక్తులు పుణ్య స్థానాలు ఆచరించ నున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు గోదావరి తీరంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టారు మహిళలకు ప్రత్యేక స్నాన ఘట్టాలను ఏర్పాటు చేశారు. గోదావరి తీరంలోని శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఏర్పాటు చేశారు.